Follow: @ANNTELUGU

11-02-2026

ANN తెలుగు

# మహా పత్రిక

బుధవారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 44 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## పార్లమెంట్‌లో కిషన్ రెడ్డి ఫైర్

మహదేవ్ ఆత్మహత్యను లోక్‌సభలో ప్రస్తావించిన కిషన్ రెడ్డి

సంచలనంగా మారిన మక్తల్ కౌన్సిలర్ అభ్యర్థి మరణం

ఆగ్రహం వ్యక్తం చేసిన కేంద్రమంత్రులు, బీజేపీ ఎంపీలు

మహదేవప్ప మృతిపై బీజేపీ చీఫ్ రామచందర్ రావు ఫైర్

**ఢిల్లీ, మహా:** మున్సిపల్ ఎన్నికల వేళ నారాయణపేట జిల్లా మక్తల్‌లో 6వ వార్డు అభ్యర్థి మహదేవ్ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయం పార్లమెంట్ వరకు చేరింది. మంగళవారం సభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణలో బుధవారం మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్‌నగర్ లో కాంగ్రెస్ నేతలు అనేక రకాలుగా దౌర్జన్యాలకు తెగబడుతున్నారని ఆయన మండిపడ్డారు.

మిగతా 2లో

**టాప్ న్యూస్**



హలో ఇండియా అంటూ

### జగన్ మరో ట్వీట్

- శ్రీశైలంలో శివభక్తులపై లాఠీచార్జ్ చేశారన్న జగన్
- ప్రచారానికే తప్ప ప్రభుత్వానికి బాధ్యత లేదని ఫైర్

02




పార్లమెంట్‌లో ప్రతిపక్షాల తీరుపై

### కంగనా రనౌత్ ఫైర్

- విపక్షాలు అన్ని హద్దులు దాటాయని ఆరోపణ
- ప్రధాని మోదీ భద్రతపై కంగనా ఆందోళన

02



పెన్ను పెట్టకుండానే

### యాక్షన్, కట్ కూడా చెప్పేట్టున్నారు

- రూమర్స్ పై అనిల్ రావిపూడి వ్యాఖ్యలు

02



# హస్తం గాలి

## మునిసిపోల్స్‌లో వార్ వన్ సైడ్


### 110కి పైగా స్థానాల్లో కాంగ్రెస్ జోరు


- ఉత్తర తెలంగాణలో కాంగ్రెస్ తో పోటీపడుతున్న బీజేపీ, బీఆర్ఎస్
- దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్.. ఫలించిన సీఎం రేవంత్ వ్యూహాలు
- నిజామాబాద్ లో అర్వింద్ కు పీసీసీ చీఫ్ మహేష్ బ్రేకులు
- మునిసిపాలిటీల్లో పరిస్థితిపై సీఎం రేవంత్ ఆరా.. ముఖ్యనేతలకు ఫోన్
- బీజేపీ విస్తరణ వ్యూహం.. కొత్త ప్రాంతాల్లో పాగా లక్ష్యం
- కంచుకోటలను పదిలపరుచుకునే పనిలో బీఆర్ఎస్

(హైదరాబాద్ - మహా)

మునిసిపోల్స్ లో హస్తం హవా స్పష్టంగా కనబడుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ దూకుడు, మంత్రుల కఠోర శ్రమ, ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎమ్మెల్యేలు, నేతలతో పట్టణాల్లో పరిస్థితి అంతా మూడురంగులకు అనుకూలంగా మారినట్లు కనబడుతోంది. దక్షిణ తెలంగాణ ఆది నుండీ కాంగ్రెస్ కు కంచుకోటగా ఉండగా, ఇపుడు కూడా అదే ఎదురులేని వాతావరణం

మిగతా 2లో






## లోక్‌సభ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం

### రూల్ 94సీ కింద నోటీసు ఇచ్చామన్న కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్

నోటీసుపై 118 ఎంపీల సంతకాలు.. అవిశ్వాసం తేలేవరకు లోక్ సభకు రాను ఓం బిర్లా సంచలన నిర్ణయం

**ఢిల్లీ, మహా :** లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి కాంగ్రెస్ పార్టీ మంగళవారం నోటీసు ఇచ్చింది. లోక్‌సభ సెక్రటరీ జనరల్ ను కలిసి నోటీసు ఇచ్చినట్లు కాంగ్రెస్ డిప్యూటీ లీడర్ గౌరవ్ గగోయ్ వెల్లడించారు. ఇందుకోసం వందమందికి పైగా ఎంపీల సంతకాలను కాంగ్రెస్ సేకరించింది. కాగా అవిశ్వాసం తేలేదాకా లోక్ సభకు రానని స్పీకర్ ఓంబిర్లా ట్విస్ట్ ఇచ్చారు. స్పీకర్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం, ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీల సస్పెన్షన్, కాంగ్రెస్ మహిళా ఎంపీలు ప్రధాని పై దాడి చేస్తారన్న స్పీకర్ ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. మొత్తం 118 మంది ఎంపీలు ఈ తీర్మానంపై సంతకాలు చేసినట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. భారత రాజ్యాంగంలోని అధికరణ 94(సి) ప్రకారం, స్పీకర్‌ను తొలగించాలంటే 14 రోజుల ముందు నోటీసు ఇవ్వడం తప్పనిసరి. ఆ గడువు ముగిసిన తర్వాత సభలో తీర్మానాన్ని ఆమోదించాల్సి ఉంటుంది. గత కొన్ని రోజులుగా సభలో



జరుగుతున్న పరిణామాలు, వరుస వాయిదాల నేపథ్యంలో విపక్ష నేతలు సుదీర్ఘ చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు.

మిగతా 2లో

## నా ఫోన్ ట్యాప్ చేస్తున్నారు

- బీఆర్ఎస్ అగ్ర నేతల వద్ద ట్యాపింగ్ పరికరాలు
- నాకే రక్షణ లేదు.. నేను ఫోన్లలో మాట్లాడిన రికార్డులు వారి వద్ద ఉన్నాయ్
- మామిడితోటల్లో పెట్టి.. రికార్డులు చేస్తున్నారు.. విచారణ తప్పదు
- అధికారం మారగానే.. ట్యాపింగ్ పరికరాలు వారి దగ్గర పెట్టుకున్నారు
- మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు



**ఖమ్మం, మహా :** తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఫోన్ ట్యాపింగ్ అంశం పెను సంచలనం సృష్టిస్తోంది. ఈ వ్యవహారంపై తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అధికార, ప్రతిపక్షాల మధ్య చిచ్చు రేపుతున్నాయి. తెలంగాణలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇంకా ముగిసిపోలేదని, ప్రస్తుతం కూడా ట్యాపింగ్ కొనసాగుతోందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ అగ్రనేతల వద్ద ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్ పరికరాలు ఉన్నాయని, వాటి ద్వారా వారు ప్రస్తుత ప్రభుత్వ కార్యకలాపాలను, మంత్రుల కదలికలను నిఘా పెడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో వ్యక్తుల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించేలా ఇలాంటి చర్యలకు పాల్పడటం అత్యంత దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. తనపై కూడా నిఘా కొనసాగుతోందని చెప్పడానికి మంత్రి పొంగులేటి ఒక ఉదాహరణను ప్రస్తావించారు. తాను కొంతమంది కార్పొరేటర్లతో నిర్వహించిన అత్యంత రహస్యమైన కాన్ఫరెన్స్ కాల్‌ను కూడా ట్యాపింగ్ చేశారని ఆయన ఆరోపించారు. ఆ కాల్‌లో తాను ఏం మాట్లాడానో, ఎవరికి ఎలాంటి సూచనలు ఇచ్చానో ప్రతిపక్ష నేతలు విన్నారని, ఆడియో రికార్డింగ్‌లు కూడా వారి వద్ద ఉన్నాయని పొంగులేటి పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న తనకే రక్షణ లేకపోతే, సామాన్యుల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు.

**బీఆర్ఎస్ పెద్దల అదుపులో..**

ఫోన్ ట్యాపింగ్ పరికరాలు గతంలో పోలీస్ అధికారుల అదుపులో ఉండేవని, కానీ ప్రభుత్వం మారాక

మిగతా 2లో




# హస్తం గాలి

(మొదటిపేజీ తరువాయి)

కనబడుతోంది. ముందున్న దానికంటే పోలింగ్ సమయం సమీపిస్తున్న కొద్దీ కాంగ్రెస్ తన పట్టును పెంచుకుంటూ వెళ్ళింది. మొత్తం 116 మునిసిపాలిటీలు, 7 కార్పోరేషన్లలో ఎన్నికలు జరుగుతుండగా, పోలింగ్ సమయం నాటికి కాంగ్రెస్ అంచనాలకు మించి మెరుగుపడింది. ఫలితంగా.. ఒకటీ, అరా మినహా దాదాపు అన్ని మునిసిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగరేసే వాతావరణం కనబడుతోంది. బిజెపి ఈ సారి బలంగా పోరాడి విస్తరిస్తున్నా, ఏ మునిసిపాలిటీలో పాగా వేస్తుందన్నది చెప్పలేని పరిస్థితి. ముందునుండీ బీజేపీ ఆశలు పెట్టుకున్న నిజామాబాద్ కార్పోరేషన్ లో పోలింగ్ నాటికి కాంగ్రెస్ పట్టు బిగించింది. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ , మంత్రి ఉత్తమ్ లు కార్పోరేషన్ పై ప్రత్యేక ఎఫర్ట్ పెట్టడంతో.. కాంగ్రెస్ గట్టిగా నిలిచింది. ఏకపక్షంగా జరుగుతుందనుకున్న ఎన్నిక హోరాహోరీగా మారింది. ఆదిలాబాద్ జిల్లాలో అనూహ్యంగా కాంగ్రెస్ రేసులో ముందుకొచ్చింది. కరీంనగర్ లో బిజెపి బలంగా ఉన్నా హంగ్ ఛాయలున్నాయన్న ప్రచారం ఉంది. గజ్వేల్ లో ఎంపీ రఘునందన్ పోరాటం కనబడుతోంది. మంచిర్యాల, రామగుండం, కొత్తగూడెం, నల్లగొండ, మహబూబ్ నగర్ లలో స్పష్టంగా కాంగ్రెస్ జోరు కనబడుతోంది. కాగజ్ నగర్ , హుజూరాబాద్ లలో బీఆర్ఎస్ పోటీనిస్తుండగా, సిరిసిల్లలో ఈసారి బీఆర్ఎస్ గెలుపు అంత ఈజీ కాదంటున్నారు. ఆదిలాబాద్, నిర్మల్ లలోనూ కాంగ్రెస్ ముందుకు రాగా, ఇక రాష్ట్రమంతా కాంగ్రెస్ దే హవా అన్న చందంగా పరిస్థితి ఉంది. బీఆర్ఎస్, బీజేపీలలో ఎవరు రెండో స్థానంలో నిలుస్తారన్న చర్చ జరుగుతోంది. ఈసారి బిజెపి క్షేత్రస్థాయిలో ఇప్పటివరకు ఖాతా తెరవని మునిసిపాలిటీలలో ఖాతా తెరవాలని ప్రణాళికలు రచించింది. 110 మునిసిపాలిటీలు, ఏడు కార్పోరేషన్లు కాంగ్రెస్ గెలుస్తుందని ఆ పార్టీ నేతల్లో ధీమా కనబడుతోంది. కాగా మునిసిపాలిటీల్లో తాజా పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్ ఆరా తీశారు. మంత్రులకు, ముఖ్యనేతలకు, ఇన్ ఛార్జిలకు ఫోన్లు చేసి.. ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రతి మునిసిపాలిటీ గెలిచే విధంగా వ్యూహరచన చేసుకోవాలన్నారు.

**ఎవరి లెక్కలు వారివి**

బీజేపీ రెండు కార్పోరేషన్లతో పాటు పలు మునిసిపాలిటీలపై ఆశలు పెట్టుకోగా, బిఆర్ఎస్ ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి మెదక్ జిల్లాల్లోని మునిసిపాలిటీలపై ఆశలు పెట్టుకున్నది. ఈనెల 13న కౌంటింగ్ జరగనుండగా, చైర్మన్ల ఎన్నిక 16న జరగనుంది.

## హలో ఇండియా అంటూ జగన్ మరో ట్వీట్

### శ్రీశైలంలో శివభక్తులపై లాఠీచార్జ్ చేశారన్న జగన్..
### ప్రచారానికే తప్ప ప్రభుత్వానికి బాధ్యత లేదని ఫైర్

**శ్రీశైలం, మహా:**


శ్రీశైలంలో శివమాల ధరించిన భక్తులపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారంటూ వైసీపీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ కూటమి ప్రభుత్వ పాలనలో ఆలయాలకు వెళ్లే భక్తులకు భద్రత కరువైందని, భక్తితో యాత్రలు చేసేవారు నేడు భయంతో ఆలయాలకు వెళ్లాల్సిన దారుణ పరిస్థితులు నెలకొన్నాయని ఆయన విమర్శించారు. ప్రభుత్వ ఘోర వైఫల్యాల వల్లే పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం అవుతున్నాయని మండిపడ్డారు. ఈ మేరకు "హలో ఇండియా" అంటూ ట్వీట్ చేశారు. "శ్రీశైలం ఆలయంలో శివమాల ధరించిన భక్తులపై పోలీసుల లాఠీఛార్జ్ ప్రభుత్వ యంత్రాంగ వైఫల్యానికి పరాకాష్ఠ. ఏటా మహాశివరాత్రికి పాదయాత్రగా వచ్చే భక్తుల సౌకర్యార్థం ఇచ్చే సమయాన్ని ఏడు రోజులకు కుదించారు. దీనివల్ల భక్తులు భారీగా తరలివస్తారని తెలిసినా, అధికారులు కనీస ఏర్పాట్లు చేయడంలో విఫలమయ్యారు. తాగునీరు, క్యూలైన్ల నిర్వహణ, వైద్య సదుపాయాలు వంటి మౌలిక వసతులు కల్పించకపోవడంతో గంటల తరబడి పిల్లాపాపలతో భక్తులు నరకయాతన అనుభవించారు" అని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ భక్తులు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో, పోలీసులు వారిపై విచక్షణారహితంగా లాఠీలతో దాడి చేయడం అత్యంత బాధాకరమని జగన్ పేర్కొన్నారు. కేవలం ప్రచార విన్యాసాలు, ఘటన జరిగిన తర్వాత రొటీన్ సమీక్షలకే ప్రభుత్వం పరిమితమవుతోందని, జవాబుదారీతనం అన్నదే కనిపించడం లేదని ఆరోపించారు.

## పార్లమెంట్‌లో ప్రతిపక్షాల తీరుపై కంగనా రనౌత్ ఫైర్

**ఢిల్లీ, మహా :** ప్రతిపక్షాలు అన్ని హద్దులు దాటి ప్రవర్తిస్తున్నాయని, పార్లమెంట్‌లో జరుగుతున్న పరిణామాలతో దేశం మొత్తం సిగ్గుపడుతోందని బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడిన ఆమె, విపక్షాల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం లోక్‌సభలో రాహుల్ గాంధీ.. మాజీ ఆర్మీ చీఫ్ నరవణే ఇంకా ప్రచురితం కాని పుస్తకంలోని అంశాలను చట్టవిరుద్ధంగా ప్రస్తావించారని కంగనా ఆరోపించారు. "రాహుల్ గాంధీ నిన్న ఒక అనధికారిక, చట్టవిరుద్ధమైన పుస్తకాన్ని సభకు తీసుకొచ్చి మొత్తం న్యాయవ్యవస్థను అవమానించారు. ఇది పూర్తిగా చట్టవిరుద్ధమని పుస్తక ప్రచురణ సంస్థ పెంగ్విన్ కూడా స్పష్టం చేసింది" అని ఆమె తెలిపారు. ఈ పరిణామాలతో ప్రతిపక్ష పార్టీ సభ్యులు కూడా ఇబ్బంది పడుతున్నారని ఆమె వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీని లక్ష్యంగా చేసుకుని విపక్షాలు కుట్ర చేస్తున్నాయని కంగనా ఆరోపించారు. "వారు సభలో కాగితాలు చించి స్పీకర్‌పై విసరడం, టేబుళ్లపైకి ఎక్కడం వంటివి చేస్తున్నారు. ఇలాంటి వాళ్లు ప్రధాని మోదీ చేతిలో నుంచి కాగితాలు లాక్కోరని, ఆయనపై దాడి చేయరని గ్యారెంటీ ఏంటి? ప్రధాని సభకు రావాలంటే మాకు దీనిపై హామీ కావాలి" అని ఆమె డిమాండ్ చేశారు. మహిళా ఎంపీలను అడ్డుపెట్టుకుని ఇలాంటి చర్యలకు పాల్పడితే పార్లమెంట్ గౌరవం ఏమవుతుందని ఆమె ప్రశ్నించారు. ఇదిలా ఉండగా, కేంద్ర బడ్జెట్‌పై చర్చ జరగకుండా విపక్షాలు సభలో గందరగోళం సృష్టించడంతో లోక్‌సభ మంగళవారం కూడా వాయిదా పడింది. "మాకు న్యాయం కావాలి" అంటూ కాంగ్రెస్ ఎంపీలు నినాదాలు చేయగా, బడ్జెట్‌పై చర్చకు సహకరించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు వారిని కోరారు.

## పెన్ను పెట్టకుండానే యాక్షన్, కట్ కూడా చెప్పేట్టున్నారు

### రూమర్స్‌పై అనిల్ రావిపూడి వ్యాఖ్యలు



**హైదరాబాద్, మహా:** వరుస విజయాలతో టాలీవుడ్‌లో స్టార్ డైరెక్టర్‌గా కొనసాగుతున్న అనిల్ రావిపూడి తన తర్వాతి చిత్రంపై వస్తున్న ఊహాగానాలకు చెక్ పెట్టారు. సోషల్ మీడియాలో తన కొత్త సినిమా హీరో, కథ, టైటిల్‌పై జరుగుతున్న ప్రచారంపై ఆయన ఆసక్తికరంగా స్పందించారు. నేను పేపర్ మీద కలం కూడా పెట్టలేదు. ఇంకా నటీనటులు, కథ, టైటిల్ కూడా పెట్టేశారు. ఈ ఫ్లో చూస్తుంటే యాక్షన్, కట్ కూడా చెప్పేస్తారేమో. మీ ఉత్సాహాన్ని నేను అర్థం చేసుకోగలను. అలాగే నేను చేసే సినిమా ఏంటి, ఎవరితో అనేది అతి త్వరలో నిజమైన, పూర్తి వివరాలు మీకు అందిస్తాం" అని పేర్కొన్నారు. మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఇటీవల సంక్రాంతికి వచ్చిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం బ్లాక్ బస్టర్ హిట్టయిన సంగతి తెలిసిందే. దాంతో ఆయన తదుపరి చిత్రంపై రకరకాల ప్రచారాలు సాగుతున్నాయి.

# లోక్‌సభ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం

## రూల్ 94సీ కింద నోటీసు ఇచ్చామన్న కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్

### నోటీసుపై 118 ఎంపీల సంతకాలు.. అవిశ్వాసం తేలేవరకు లోక్ సభకు రాను ఓం బిర్లా సంచలన నిర్ణయం

**ఓంబిర్లా కీలక నిర్ణయం**

**కాంగ్రెస్ పార్టీ సహా విపక్ష పార్టీలు ఇచ్చిన అవిశ్వాస తీర్మానం నేపథ్యంలో లోక్ సభ స్పీకర్ ఓంబిర్లా కీలక నిర్ణయ తీసుకున్నారు. అవిశ్వాసంపై చర్చ, అనంతరం ఓటింగ్ తదితరాలన్నీ ముగిసేంత వరకు సభకు రాకూడదని నిర్ణయించుకున్నారు. తనపై అవిశ్వాస తీర్మానం పెట్టడం అంటే తనను విపక్షం విశ్వాసంలోకి తీసుకోవడం లేదని అర్థమని, సభ తనపై విశ్వాసం ఉందని తేల్చేంత వరకు సభకు వెళ్ళకపోవడమే మంచిదన్న అభిప్రాయంతో ఈ నిర్ణయానికి వచ్చినట్లు ఓంబిర్లా తెలిపారు.**

(మొదటిపేజీ తరువాయి)





భారత్‌అమెరికా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కొన్ని కీలక అంశాలను రాహుల్ గాంధీ స్పీకర్ దృష్టికి తీసుకెళ్లాలని భావించినా అందుకు అనుమతి లభించలేదని కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. పార్లమెంటును కేవలం ప్రభుత్వానికే పరిమితం చేయాలని చూస్తున్నారని విపక్ష నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విమర్శలపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ, విపక్షాల వద్ద తీర్మానాన్ని నెగ్గించుకోవడానికి అవసరమైన సంఖ్యాబలం లేదని అన్నారు. కాగా మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో జరిగిన ఇండియా కూటమి సమావేశాల్లో స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి సంబంధించిన నిర్ణయం తీసుకున్నారు. ముందుగా స్పీకర్‌కు ఫిర్యాదు లేఖ ఇవ్వాలని కొందరు సూచించినప్పటికీ, చివరికి అవిశ్వాస తీర్మానానికే మొగ్గు చూపారు.

**ప్రతిపక్ష సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు : గొగోయ్**

కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగొయ్ మీడియాతో మాట్లాడుతూ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 94C ప్రకారం స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టే హక్కు ఉందని చెప్పారు. "ఈరోజు మధ్యాహ్నం 1:14 గంటలకు స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానానికి సంబంధించిన నోటీసు సమర్పించాం. మొత్తం 118 మందికి పైగా ఎంపీలు దీనిపై సంతకాలు చేశారు. సభలో ప్రతిపక్ష సభ్యులకు మాట్లాడే అవకాశమే ఇవ్వడం లేదు. ప్రజా సమస్యలు లేవనెత్తే హక్కును పదేపదే నిరాకరిస్తున్నారు" అని ఆయన ఆరోపించారు.

**అవిశ్వాస తీర్మాన నోటీసు ఇవ్వడానికి కారణాలేంటి?**

ప్రతిపక్షాల ఆరోపణల ప్రకారం, ఇటీవల జరిగిన పలు సంఘటనలు ఈ నిర్ణయానికి దారితీశాయి. రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం ఇవ్వలేదని వారు పేర్కొన్నారు. చైనా సరిహద్దు ఉద్రిక్తతలపై జనరల్ నరవణే స్మృతులను ప్రస్తావించేందుకు రాహుల్ ప్రయత్నించినప్పటికీ, స్పీకర్ అనుమతించలేదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

**బీజేపీ ఎంపీపై చర్యలు తీసుకోకపోవడాన్ని కూడా**

అదేవిధంగా, ఎనిమిది మంది ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం కూడా పెద్ద వివాదంగా మారింది. తమ రాజ్యాంగ హక్కులను వినియోగించినందుకే ఈ చర్యలు తీసుకున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. మాజీ ప్రధానమంత్రులపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ నిషికాంత్ దుబేపై చర్యలు తీసుకోకపోవడాన్ని కూడా ప్రతిపక్షాలు తప్పుబడుతున్నాయి. ఇంకా, కొందరు కాంగ్రెస్ ఎంపీలు ప్రధానమంత్రి సీటు వద్దకు వెళ్లి అవాంఛనీయ ఘటనలకు పాల్పడవచ్చన్న సమాచారంతో ప్రధాని నరేంద్ర మోదీ సభకు రాకుండా ఉండాలని తాను సూచించానని స్పీకర్ ఓం బిర్లా చేసిన వ్యాఖ్యలు కూడా ప్రతిపక్షాలకు ఆగ్రహం కలిగించాయి. ఈ వ్యాఖ్యలు స్పీకర్ వ్యవహారశైలిపై సందేహాలు కలిగిస్తున్నాయని వారు అంటున్నారు.

**స్పీకర్ పట్ల వ్యక్తిగత గౌరవం ఉన్నా**

కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో స్పందిస్తూ, "స్పీకర్ పట్ల వ్యక్తిగత గౌరవం ఉన్నా, ప్రతిపక్షానికి అవకాశాలు నిరాకరించడం బాధాకరం. అసాధారణ పరిస్థితుల్లోనే ఇలాంటి అవిశ్వాస తీర్మానం తీసుకురావాల్సి వచ్చింది" అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ మాత్రం కాస్త భిన్నంగా స్పందించింది. ముందుగా స్పీకర్‌కు లేఖ రాసి తమ అభ్యంతరాలను తెలియజేయాలని సూచించింది. రెండు నుంచి మూడు రోజుల్లో స్పందన రాకపోతే అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇస్తామని టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీ తెలిపారు. "మా ఎంపీలందరూ సంతకం చేయడానికి సిద్ధంగా ఉన్నారు. కానీ ముందుగా నిరసన లేఖ ఇవ్వాలి. స్పందన లేకపోతే తదుపరి చర్యలు తీసుకోవచ్చు" అని ఆయన అన్నారు.

## హెచ్ సీయూలో ల్యాప్ టాప్‌ల చోరీ

- రూ. 25 లక్షల విలువ చేసే 50 ల్యాప్ టాప్ ల అపహరణ
- ల్యాప్ టాప్ లో ప్రాజెక్టు రిపోర్టులున్నాయంటున్న విద్యార్థులు
- కీలక ఆధారాలను సేకరించిన పోలీసులు




**హైదరాబాద్, మహా :** గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సీయూ) ప్రాంగణంలో ఉన్న ప్రతిష్ఠాత్మక సీఆర్ రావు అడ్వాన్స్‌డ్ ఇన్‌స్టిట్యూట్‌లో భారీ చోరీ జరిగింది. రూ. 25 లక్షల విలువైన 50 ల్యాప్‌టాప్‌లను గుర్తు తెలియని దుండగులు అపహరించడం సంచలనంగా మారింది. ఈ సంఘటనకు సంబంధించిన పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సీఆర్ రావు అడ్వాన్స్‌డ్ ఇన్‌స్టిట్యూట్ కు సంబంధించిన ఓ తరగతి గది కిటికీ గ్రిల్స్‌ను చాకచక్యంగా తొలగించారు. అనంతరం దుండగులు లోపలికి ప్రవేశించి 50 ల్యాప్‌టాప్‌లను ఎత్తుకెళ్లారు. సోమవారం ఉదయం తరగతి గదిలో ల్యాప్‌టాప్‌లు మాయం కావడంతో వర్సిటీ యాజమాన్యం గచ్చిబౌలి పోలీసులకు పిర్యాదు చేసింది. విచారించిన పోలీసులు తరగతి గది కిటికీ గ్రిల్స్ తొలగించి ఉండడం, కారు టైర్ గుర్తులు ఉన్నట్లుగా గుర్తించారు. అయితే దొంగిలించిన ల్యాప్‌టాప్‌లను కారులో తరలించినట్లు సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయింది. యూనివర్సిటీ సెక్యూరిటీ ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. సీసీటీవీ పుటేజీలను పరిశీలిస్తున్నారు. కారు నంబర్ ఆధారంగా దొంగలను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. వివరాల కోసం హెచ్సియులోని సీసీ కెమెరాలను మొత్తం పరిశీలిస్తున్నారు. పోలీసుల దర్యాప్తులో భాగంగా సి.ఆర్. రావు ఇన్‌స్టిట్యూట్, వర్సిటీ ప్రధాన ద్వారాల వద్ద ఉన్న సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించగా కీలక ఆధారాలు లభ్యమయ్యాయి. దొంగలు ల్యాప్‌టాప్‌లను ఒక కారులో తరలించినట్లు కెమెరాల్లో రికార్డు అయ్యింది. అయితే నిందితులు క్యాంపస్ లోపలికి ఎలా ప్రవేశించారు ? వారికి లోపలి వ్యక్తుల సహకారం ఏమైనా ఉందా? అనే కోణంలో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. వివరాల కోసం హెచ్సియులోని సీసీ కెమెరాలను మొత్తం పరిశీలిస్తున్నారు. ల్యాప్ టాప్‌లు చోరీకి గురి కావడంతో విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాజెక్ట్ డేటా, పరిశోధనలకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం అంతా వాటిల్లోనే ఉందని, అవి దొరకకపోతే తాము నష్టపోతామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు వెంటనే స్పందించి నిందితులు ట్యాప్ టాప్‌లను ఫార్మాట్ చేయకముందే పట్టుకోవాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కాగా పూర్తి స్థాయిలో సెక్యూరిటీ ఉండే యూనివర్సిటీలో చోరీ జరగడం కలకలం రేపింది. గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి, నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

## నా ఫోన్ ట్యాప్ చేస్తున్నారు



(మొదటిపేజీ తరువాయి)

వాటిని బీఆర్ఎస్ పెద్దలు తమ సొంత నివాసాలకు లేదా రహస్య ప్రాంతాలకు తరలించారని మంత్రి అనుమానం వ్యక్తం చేశారు. సదరు పరికరాల ద్వారా ఇప్పటికీ సమాచారాన్ని సేకరిస్తూ రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ట్యాపింగ్ కేసులో ఇప్పటికే కొందరు అధికారులు జైలులో ఉన్నప్పటికీ, అసలు సూత్రధారులు బయటే ఉన్నారని, వారందరి జాతకాలు త్వరలోనే బయట పడతాయని హెచ్చరించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా తీసుకుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతికతను వాడుకుని ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న ట్యాపింగ్‌పై లోతైన విచారణ జరిపిస్తున్నామని, దీనికి బాధ్యులైన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టబోమని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే ఈ కేసులో కీలక మలుపులు చోటుచేసుకుంటాయని ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.

## మళ్లీ రిపీట్ అయితే బట్టలిప్పి కొడుతాం

### ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికి జనసేన వార్నింగ్

**హైదరాబాద్, మహా :** మునిసిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ జనసేనల మాటల తూటాలు పేలుతూనే ఉన్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో జనసేన బరిలోకి దిగింది. అంతే కాకుండా కూటమి పొత్తుల లో భాగంగా బీజేపీ జనసేన తరపున పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రచారానికి సిద్ధమవడంతో కాంగ్రెస్ పార్టీ టార్గెట్ చేసింది. ఈ క్రమంలో పవన్ కల్యాణ్‌పై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలపై మంగళవారం జనసేన నాయకులు రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రకారం జనసేన పోటీలో ఉంటే మా పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఇవాళ అనిరుధ్ రెడ్డిపై జనసేన పార్టీ నేతలతో కలిసి ఆ పార్టీన నేత సంపత్ నాయక్ ఎస్ఈసీకి ఫిర్యాదు చేశారు. పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే అనిరుధ్ రెడ్డి ఎమ్మెల్యే అని కూడా చూడకుండా ఆయన బట్టలిప్పి కొడతామని ఈ సందర్భంగా సంపత్ నాయక్ వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణలో జనసేన పోటీ చేస్తుంటే ఎందుకు పోటీ చేస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు. ఇలా ప్రశ్నిస్తున్న వారికి సిగ్గుందా? అని సంపత్ నాయక్ నిలదీశారు. జనసేన తరఫున పోటీ చేస్తున్నది బడుగు బలహీన వర్గాలు, గిరిజన బిడ్డలేనన్నారు. తెలంగాణ ఉద్యమంలో అనిరుధ్ రెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్ ఎక్కడా కనిపించలేదని ఆ సమయంలో అనిరుధ్ రెడ్డి ఏడున్నావ్ రా బై అంటూ ఘాటు వ్యాఖ్యలతో జనసేన నేత రెచ్చిపోయారు.

## పార్లమెంట్‌లో కిషన్ రెడ్డి ఫైర్

(మొదటిపేజీ తరువాయి)



ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులను సైతం కిడ్నాప్ చేస్తున్నారని ఆరోపించారు. ఆ వేధింపులను తట్టుకోలేకనే, బీజేపీ అభ్యర్థి మహదేవ్ తీవ్ర ఒత్తిడితో ఆత్మహత్యకు పాల్పడ్డారని సభ దృష్టికి తీసుకొచ్చారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ దగ్గర పడుతుండటంతో అధికార కాంగ్రెస్ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోందని, ఈ పరిణామాలను లోక్‌సభ ఖండించాల్సిన అవసరం ఉందని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

**మక్తల్ లో హై టెన్షన్**

మహదేవప్ప మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న వేలాది మంది బీజేపీ కార్యకర్తలు ఆసుపత్రి వద్దకు చేరుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దీంతో పోలీసులు భారీగా మోహరించి బందోబస్తును ఏర్పాటు చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కార్యకర్తలు పెద్ద పెట్టున నినాదాలు చేస్తున్నారు. మరోవైపు మహదేవప్ప మృతిపై తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ నాయకుల బెదిరింపులు, అరాచక రాజకీయాల వల్లే తమ అభ్యర్థి ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. అధికార పార్టీ వేధింపులు తట్టుకోలేకనే మహదేవప్ప బలవన్మరణానికి పాల్పడ్డారని ఆరోపించారు. దీనిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని రాంచందర్ రావు డిమాండ్ చేశారు. మహదేవప్ప కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీజేపీ విశ్రమించదని, ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

### పేరు మారాలన్న సరదా ఉంటే
## రేవంత్ ఖాన్ గా మార్చుకో...
### నా తల్లిపెట్టిన పేరు మార్చడానికి మీరెవరు?
### సీఎం రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి కౌంటర్ అటాక్

**ఢిల్లీ, మహా :** సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు జవాబిచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దత్తపుత్రుడు అని, ఆయన పేరు కిషన్ రెడ్డి కూడా కాదని.. కేసీఆర్‌ను జైల్లో వేసేవరకు కల్వకుంట్ల కిషన్ రావు గానే పిలుస్తానని సోమవారం మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. సీఎం వ్యాఖ్యలకు కిషన్ రెడ్డి మంగళవారం కౌంటర్ ఇచ్చారు. లోక్‌సభలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగత విమర్శలకు దిగారు, నా పేరు, ఇంటిపేరు మార్చి పిలుస్తున్నారు, హామీలు అమలు చేయాలని ప్రశ్నిస్తే మాపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు, అంత సరదాగా ఉంటే మీరు రేవంత్ ఖాన్‌గా పేరు మార్చుకోండి. మాకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. మాకు తల్లిదండ్రులు పెట్టిన పేరు మార్చడానికి మీరెవరని నిలదీశారు. మీరు ఎంఐఎంతో కాపురం చేసినన్ని రోజులు నిప్పులు పోస్తూనే ఉంటాం. నేను ఎవరికీ దత్తపుత్రుడిని కాదు. కేసీఆర్‌కు మీకు ఏదైనా ఉంటే.. మీరు మీరు తేల్చుకోండి. మీ విమర్శల మధ్యలోకి నన్ను లాగకండని కిషన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## వాట్సాప్ వెబ్‌లో వాయిస్, వీడియో కాలింగ్ ఫీచర్ ప్రారంభం

### ప్రత్యేక యాప్ లేకుండానే బ్రౌజర్ నుంచి కాల్స్ చేసుకునేలా అప్ డేట్

**మహా :** ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్ తన వెబ్ యూజర్ల కోసం ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న కీలక ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకువస్తోంది. ఇకపై ప్రత్యేకంగా డెస్క్ టాప్ అప్లికేషన్ ఇన్‌స్టాల్ చేసుకోకుండానే నేరుగా వెబ్ బ్రౌజర్ నుంచే వాయిస్, వీడియో కాల్స్ చేసుకునే సదుపాయాన్ని ప్రారంభించింది. ఈ కొత్త అప్‌డేట్‌తో వాట్సాప్ వెబ్ వినియోగం మరింత సులభతరం కానుంది. ప్రస్తుతానికి ఈ ఫీచర్‌ను దశలవారీగా విడుదల చేస్తున్నారు. ఈ వారం ప్రారంభంలో కొంతమంది బీటా టెస్టర్లకు ఈ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. మొబైల్, డెస్క్‌టాప్ యాప్‌లలో కనిపించే విధంగానే వాట్సాప్ వెబ్‌లోని వ్యక్తిగత చాట్‌లలో కూడా వాయిస్, వీడియో కాల్ ఐకాన్‌లు కనిపిస్తాయి. ఈ కాల్స్‌కు కూడా వాట్సాప్ అందిస్తున్న ఎండ్‌టుఎండ్ ఎన్‌క్రిప్షన్ భద్రత ఉంటుందని సంస్థ స్పష్టం చేసింది. దీనివల్ల సంభాషణలు పూర్తిగా గోప్యంగా ఉంటాయి. 2015లో ప్రారంభమైన వాట్సాప్ వెబ్ ఇన్నాళ్లూ కేవలం మెసేజ్‌లు, ఫొటోలు, వీడియోలు పంపించుకోవడానికి మాత్రమే పరిమితమైంది. వాయిస్ లేదా వీడియో కాల్స్ చేయాలంటే తప్పనిసరిగా మొబైల్ ఫోన్ లేదా విండోస్, మ్యాక్ డెస్క్‌టాప్ యాప్‌లపై ఆధారపడాల్సి వచ్చేది. తాజా అప్‌డేట్‌తో ఈ ఇబ్బంది తొలగిపోయింది.

### తెలంగాణ బీసీ రిజర్వేషన్ల
## పెంపు బిల్లులు
### కేంద్రం కీలక ప్రకటన

- బీసీ రిజర్వేషన్ల బిల్లులపై ప్రశ్నించిన బీజేపీ ఎంపీ ఈటల
- శాసన సభ కార్యదర్శి నుంచి రెండు బిల్లులు వచ్చినట్లు కేంద్రం వెల్లడి

**ఢిల్లీ, మహా:** తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లులు పరిశీలనలో ఉన్నాయని లోక్ సభలో కేంద్ర ప్రభుత్వం తెలిపింది. తెలంగాణలో విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడంపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. దీనితో కేంద్ర మంత్రి బీఎల్ వర్మ వివరణ ఇచ్చారు. రెండు బీసీ బిల్లులు రాష్ట్రపతి ఆమోదం కోసం వచ్చాయని, అవి పరిశీలనలో ఉన్నాయని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ పెంపునకు సంబంధించి తెలంగాణ శాసనసభ కార్యదర్శి నుంచి రెండు బిల్లులు రాష్ట్రపతి ఆమోదానికి వచ్చాయని తెలిపారు. ఈ బిల్లులు ప్రస్తుతం పరిశీలనలో ఉన్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొందిన రెండు బిల్లులను కేంద్ర ప్రభుత్వానికి పంపగా, వీటిని నిర్ధారించారు.









# ఎన్నికలకు సర్వం సిద్ధం

## పోలింగ్ కేంద్రాలకు తరలిన బ్యాలెట్ బాక్సులు

**ఆమనగల్లు, మహా:** ఆమనగలు మున్సిపాల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎన్నికల సహాయ అధికారి, మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఆమనగలు మున్సిపాలిటీలోని బ్రిలియంట్ పాఠశాలలో మంగళవారం ఎన్నికల సిబ్బందిని పోలింగ్ కేంద్రాల వారిగా సిబ్బందికి బ్యాలెట్ బాక్సులను, సామాగ్రిని అందజేసి పోలింగ్ కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో 30 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, పోలింగ్ కేంద్రాలలో మొత్తం 150 మంది ఎన్నికల సిబ్బంది పాల్గొననున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు, ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలను చేపట్టినట్లు శంకర్ నాయక్ తెలిపారు.

## స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును

# వినియోగించుకోవాలి

### ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలి.. ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు

### ఎన్నికల నిర్వహణపై ప్రత్యేక అవగాహన సమావేశం

### మహేశ్వరం అడిషనల్ డీసీపీ సత్యనారాయణ

**ఆమనగల్లు,మహా:** :మున్సిపాలిటీల్లో జరగనున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మహేశ్వరం అడిషనల్ డీసీపీ. సత్యనారాయణ కోరారు. ఎన్నికలు నిర్వహించేందుకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా మంగళవారం అమనగల్లు పట్టణంలోని లక్ష్మీ గార్డెన్ లో సీఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బందికి, ఎన్నికల నిర్వహణపై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మహేశ్వరం అడిషనల్ డీసీపీ సత్యనారాయణ,ఏసీపీ జానకీ రెడ్డిలు హాజరయ్యారు.అనంతరం సమావేశంలో అడిషనల్ డిసిపి సత్యనారాయణ మాట్లాడుతూ సుమారు 133 మంది పోలీసు సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన




పేర్కొన్నారు. ఎన్నికల ప్రశాంతతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ప్రజలంతా ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, సూచించారు మున్సిపాలిటీల్లో ఎన్నికల కోడ్‌ను కఠినంగా అమలులో ఉంటుందని చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు సమావేశంలో సిఐ జానకిరామ్ రెడ్డి ఎస్ఐలు వెంకటేష్ సీతారాం రెడ్డి ఏ ఎస్ ఐ రామ్ రెడ్డి పోలీస్ సిబ్బంది ఉన్నారు

# సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక నిఘా..

### జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

**నల్లగొండ మహా:** జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. నల్లగొండ కార్పొరేషన్‌తో పాటు జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసేలా పోలీస్ శాఖ భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు.ఎన్నికల విధుల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా 473 పోలింగ్ స్టేషన్ల వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.మొత్తం 1,097 మంది పోలీసులు విధుల్లో పాల్గొంటున్నారు. భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు 5 ప్లాటూన్ల టీజీఎస్పీ (TGSP) బలగాలను రంగంలోకి దించారు.

**ప్రత్యేక నిఘా.. వ్యూహాత్మక అడుగులు..**

ఎన్నికల సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ వ్యూహాత్మక చర్యలు చేపట్టింది. జిల్లాలో గుర్తించిన 66 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు నిఘా ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి 7 స్ట్రైకింగ్ ఫోర్స్, 14 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలు సిద్ధంగా ఉన్నాయి. నిరంతరం పర్యవేక్షించేందుకు 47 రూట్ మొబైల్ పార్టీలను రంగంలోకి దించారు.ఎన్నికల వేళ ఘర్షణలకు తావులేకుండా ముందుస్తు చర్యల్లో భాగంగా జిల్లాలోని 333 మంది రౌడీషీటర్లును,




నేర చరిత్ర కలిగిన వ్యక్తులను పోలీసులు ఇప్పటికే బైండోవర్ చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

**అమల్లోకి సెక్షన్ 163 (144 సెక్షన్)..**

పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో గుంపులుగా ఉండటాన్ని నిషేధిస్తూ సెక్షన్ 163 (గతంలో 144 సెక్షన్) అమలు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేలా నగదు, మద్యం పంపిణీ చేసే వారిపై నిఘా ఉంచేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.ప్రజాస్వామ్య పండుగను విజయవంతం చేసేందుకు ప్రజలందరూ సహకరించాలని నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా పోలీస్ యంత్రాంగం స్పష్టం చేసింది.

# ఎన్నికలకు పటిష్ఠ బందోబస్తు

### అప్రమత్తంగా ఉండాలన్న ఎస్పీ

**ఆదిలాబాద్ మహా:** ఆదిలాబాద్ మున్సిపల్ ఎన్నికలకు జిల్లా పోలీసు వ్యవస్థ పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఎన్నికల విధులకు హాజరయ్యే అధికారులు సిబ్బందికి మంగళవారం ఆయన టీటీడీసీ ఆవరణలో పలు సూచనలు చేసారు. మొత్తం 14 రూట్లు, 62 పోలింగ్ లొకేషన్స్ లో 216 పోలింగ్ బూత్ లున్నాయన్నారు.. మొత్తం 1000 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 35 క్రిటికల్ పోలింగ్ లొకేషన్స్ లో ప్రత్యేకంగా 40 సీఐ , ఎస్ఐ స్థాయి అధికారులచే స్టాటిక్ ఫోర్స్ ,స్పెషల్ పార్టీ బలగాలను మోహరించినట్టు తెలిపారు. బందోబస్తు ప్రక్రియలో 14 రూట్ మొబైల్స్ లో, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటుచేసి ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ బందోబస్తు లో ముగ్గురు అదనపు ఎస్పీలు, 3 డిఎస్పీలు, 21 మంది సీఐలు, 48 ఎస్సై లతో, మహిళా సిబ్బంది, హోంగార్డ్స్, రిజర్వు సిబ్బంది, సాయుధ సిబ్బంది, స్పెషల్ పార్టీ బలగాలచే బందోబస్తు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. 10 వార్డులకు ఒక అదనపు ఎస్పి, డిఎస్పి స్థాయి అధికారులచే ప్రత్యేకంగా పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. పోలింగ్ స్టేషన్ల



పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ప్రజలు గుమ్మిగూడి ఉండకుండా, గొడవలకు అల్లర్లకు దారి తీయకుండా ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకొని, ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో సమస్యలు సృష్టించే అవకాశం ఉన్నవారిని గుర్తించి 200 మందిని బైండోవర్ చేసామన్నారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా 20 మంది వద్ద ఉన్న ఆయుధాలను సేఫ్ డిపాజిట్ చేసినట్టు తెలిపారు.ఇంకా ఈ బందోబస్తు నందు 53 మంది ఫారెస్ట్, టిజిఎస్పి, ఏసీబీ, జైళ్ల శాఖ, లీగల్ మెట్రాలజీ, ఎలక్ట్రిసిటీ, ఆర్టిసి, సిబ్బంది పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, ఎఎస్పి మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్, సిఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి..

### మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్

### 26 వార్డులలో 108 మంది అభ్యర్థులు పోటీ.. సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ

**మొయినాబాద్ మహా:** మొయినాబాద్ మున్సిపాలిటీలోని 26వార్డుల కౌన్సిలర్ పదవి ఎన్నికల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికల సామాగ్రిని సంబంధిత పోలింగ్ కేంద్రాలకు పోలీసు భద్రత నడుమ మంగళవారం సిబ్బందిని తరలించారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మూర్తుజాగూడ రెవెన్యూ పరిధిలోని మాక్ కళాశాల ఆవరణలో మొయినాబాద్ మున్సిపాలిటీ వార్డుల కౌన్సిలర్ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి సందర్శించి. ఎన్నికల సిబ్బందికి పలు ప్రత్యేక సలహాలు సూచనలు ఇచ్చారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా మొత్తం సిబ్బందికి విధులను జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎంఈఓ మల్లయ్య, మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ జాకీర్




అహ్మద్ లు కేటాయించారు. మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ మాట్లాడుతూ..ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మొయినాబాద్ మున్సిపాలిటీలోని 52 పోలింగ్ కేంద్రాల్లో 16,417 పురుషులు.. 16,454 మహిళలు.. మొత్తం 32,871 మంది ఓటర్లు ఉన్నారని, 26 మున్సిపాలిటీ వార్డులలో కౌన్సిలర్ అభ్యర్థులు 108 మంది బరిలో ఉన్నారని, కమిషనర్ జాకీర్ అహ్మద్ తెలిపారు.

# ఎన్నికల వేళ జిల్లాలో ఖాకీ నిఘా..

## ముమ్మరంగా వాహన తనిఖీలు నాకాబందీతో అక్రమాలకు బ్రేక్..

### భారీగా వెండి, మద్యం, చీరల స్వాధీనం.. స్వయంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్..

**నల్లగొండ మహా:** మున్సిపల్ ఎన్నికల నగారా మోగిన వేళ నల్లగొండ జిల్లాలో పోలీస్ యంత్రాంగం నిఘాను మరింత కట్టుదిట్టం చేసింది. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భారీగా వెండి, మద్యం, ఇతర వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఎన్నికల బందోబస్తును స్వయంగా పర్యవేక్షించేందుకు ఎస్పీ శరత్ చంద్ర పవార్ మంగళవారం నల్లగొండ పట్టణంలో పర్యటించారు. బస్టాండ్, రైల్వే స్టేషన్, ప్రధాన కూడళ్లతో పాటు లాడ్జీలు, హోటళ్లను ఆయన తనిఖీ చేశారు. చెక్‌పోస్టుల వద్ద వాహన తనిఖీలను పరిశీలించిన ఆయన, విధుల్లో ఉన్న సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. బందోబస్తులో ఎలాంటి అలసత్వం వహించకూడదని అధికారులను ఆదేశించారు.

**తనిఖీల్లో పట్టుబడిన అక్రమ సొత్తు..**

జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన నాకాబందీ పాయింట్ల వద్ద నిర్వహించిన తనిఖీల్లో భారీగా నగదు, వస్తువులు



పట్టుబడ్డాయి.అక్రమంగా తరలిస్తున్న 4.9 కేజీల వెండిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 24 బీర్ బాటిళ్ల మద్యం, ఓటర్లకు పంచేందుకు సిద్ధంగా ఉంచిన 64 చీరలను సీజ్ చేశారు,వీటితో పాటు ఇతర నిషేధిత వస్తువులను స్వాధీనం చేసుకొని సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు.

**'సైలెంట్ పీరియడ్'పై కఠిన ఆంక్షలు..**

పోలింగ్‌కు ముందు అమల్లో ఉండే 'సైలెంట్ పీరియడ్' (నిశ్శబ్ద కాలం) పై ఎస్పీ ప్రత్యేకంగా హెచ్చరించారు.



సభలు, ర్యాలీలు, మైకుల వినియోగంపై పూర్తి నిషేధం ఉంటుంది. సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసినా నిబంధనల ఉల్లంఘన కింద చర్యలు తీసుకుంటాం. లాడ్జీలు, హోటళ్లలో అక్రమంగా తలదాచుకునే బయటి వ్యక్తులపై కఠిన చర్యలుతప్పవని ఎన్నికలు ప్రశాంతంగా నిష్పక్షపాతంగా జరిగేలా జిల్లా పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉంది. అక్రమ నగదు మద్యం తరలింపుపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నాం. రాజకీయ పార్టీలు అభ్యర్థులు ఎన్నికల నియమాలను గౌరవించి పోలీసులకు సహకరించాలన్నా జిల్లా ఎస్ పి.

# నేడే మున్సిపల్ ఎన్నికల పోలింగ్..

### 473 కేంద్రాల్లో ఓటింగ్.. బరిలో 161 వార్డులు..

### భద్రత కట్టుదిట్టం సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక నిఘా..జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ మహా:** జిల్లాలో మున్సిపల్ నగారా మోగనుంది. నేడు జరగనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మంగళవారం జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆర్జాలబావి వద్ద గల స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాములోని డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ (DRC) కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరును పరిశీలించి సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బంది అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. బ్యాలెట్ పేపర్ అకౌంట్ పీఓ డైరీ నిర్వహణలో ఏమరపాటు పనికిరాదని స్పష్టం చేశారు. ఉదయం 6:45 గంటలకే ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేయాలని సూచించారు.మొత్తం ఓటర్లు 3,09,097 మంది,పోలింగ్ కేంద్రాలు 473,సిబ్బంది 2,855 మందికి శిక్షణ ఇచ్చి సిద్ధంగా వున్నారని జిల్లా కలెక్టర్తె లిపారు. హాలియా మున్సిపాలిటీలోని 10వ వార్డు ఏకగ్రీవం కావడంతో అక్కడ పోలింగ్ నిర్వహించడం లేదు."గతంలో పంచాయతీ ఎన్నికల్లో 89




శాతం ఓటింగ్ నమోదైందని, ఈసారి కూడా ఓటర్లు భారీగా తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటర్ల అవగాహన కోసం ఆడియో క్లిప్పులు, 18 రకాల గుర్తింపు కార్డుల వినియోగంపై ప్రచారం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ వివరించారు.

**భద్రతా వలయంలో పోలింగ్ కేంద్రాలు..**

ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా వ్యాప్తంగా 60 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి, అక్కడ అదనపు బలగాలను మోహరించారు. వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరాల ద్వారా ప్రతి క్షణం పర్యవేక్షిస్తున్నారు.10 చోట్ల తనిఖీ కేంద్రాల ఏర్పాటు, సోమవారం తనిఖీల్లో 4.5 కేజీల వెండి, 120 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నామని,శాంతి భద్రతల దృష్ట్యా 400 మందిని బైండోవర్ చేసినట్లు ఎస్పీ వెల్లడించారు.

**కౌంటింగ్ కేంద్రాల వివరాలు..**

నల్గొండ కార్పొరేషన్ ఓట్ల లెక్కింపు ఆర్జాలబావిలోని ఎస్ డబ్ల్యుసి గోదాముల్లో, దేవరకొండ, చండూరు, చిట్యాల మున్సిపాలిటీల లెక్కింపు ఎస్ఎల్బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో, మిర్యాలగూడ, సాగర్, హాలియా మున్సిపాలిటీల కౌంటింగ్ అవంతిపురం మార్కెట్ యార్డులో చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ మహా :** కరీంనగర్ నగరపాలక సంస్థ ఎన్నికలకు సర్వం సిద్ధం చేశారు. అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశారు. గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు 66 డివిజన్లలో మొత్తం 340580 ఓటర్లు, మహిళా ఓటర్లు 170858, పురుష ఓటర్లు 169679. ఇతరులు 43. ఉన్నారు. మొత్తం 477 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు సమస్యాత్మక అతి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు 14, మాడల్ పోలింగ్ స్టేషన్లు 5. ఏర్పాటు చేశారు. నగరపాలక సంస్థ ఎన్నికల బరిలో వివిధ పార్టీలకు చెందిన మొత్తం 389 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. 11 వ తేదీన ఉదయం 7:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటలకు పోలింగ్ జరగనుంది. 13 వ తేదీన శుక్రవారం ఎస్ ఆర్ ఆర్ కళాశాలలో కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించనున్నారు. 66 డివిజన్ల బ్యాలెట్ బాక్సుల బధ్రపరిచేందుకు 2 స్ట్రాంగ్ స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేశారు. మున్సిపల్ యంత్రాంగంకౌంటింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి పూర్తి చేశారు.

**డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన**

జిల్లాలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, చొప్పదండి, జమ్మికుంట, హుజూరాబాద్ మున్సిపాలిటీలకు బుధవారం నిర్వహించనున్న ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు 2వ మున్సిపల్ సాధారణ ఎన్నికలు2026లో భాగంగా కరీంనగర్ జిల్లాలో పోలింగ్ జరగనున్న కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ








కళాశాలలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా చొప్పదండి మున్సిపాలిటీకి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే రూట్, మానిటరింగ్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల సామాగ్రితో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాల్లోనే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, అధికారులు సూచించిన చోటే బస చేయాలని ఆదేశించారు. చొప్పదండిలో పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**1300 మంది పోలీసులతో భద్రత**

కరీంనగర్ సహా హుజురాబాద్, జమ్మికుంట, చొప్పదండిలో నిఘా సున్నిత/ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై స్పెషల్ ఫోకస్.. సీసీ కెమెరాలు మరియు వెబ్‌కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ ఎన్నికల ఉల్లంఘనలపై డయల్ 100తోపాటు కంట్రోల్ రూమ్ నెంబర్లు: 87126 70744, 87126 70745 స్ట్రాంగ్ రూమ్ వద్ద మూడంచెల భద్రత సీపీ గౌష్ ఆలం. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు జిల్లాలోని హుజురాబాద్, జమ్మికుంట, చొప్పదండి మున్సిపాలిటీల్లో జరగనున్న ఎన్నికల నిర్వహణకు పోలీస్ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం మొత్తం 1300 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు.

**బందోబస్తు వివరాలు:**

కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో 900 మంది సిబ్బంది ప్రత్యేకంగా విధులు నిర్వర్తిస్తారన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని మొత్తం 109 పోలింగ్ లొకేషన్లలో 28 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామని వాటిలో సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిస్తున్నామన్నారు. అంతేకాకుండా 66 వార్డులను 33 రూట్లుగా విభజించి, ప్రతి రూట్‌కు ఒక ఎస్సై, ప్రతి రెండు రూట్లకు ఒక ఇన్స్పెక్టర్ (క్లస్టర్ ఇన్చార్జ్) పర్యవేక్షిస్తారు. ప్రతీ నాలుగు క్లస్టర్లకు ఒక ఏసీపీ స్థాయి అధికారిని నియమించమన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏసీపీ స్థాయి అధికారులతో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలను రంగంలోకి దించామన్నారు.

**నిబంధనలు నిఘా:**

ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 10వ తేదీ ఉదయం 6 గంటల నుండి 12వ తేదీ ఉదయం 6 గంటల వరకు భారతీయ నాగరిక్ సురక్షా సంహిత సెక్షన్ 163 (పాత సెక్షన్ 144) అమలులో ఉంటుంది. ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుమికూడటం నిషేధమని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు. జిల్లాలోని 625 పోలింగ్ కేంద్రాల్లో పటిష్ఠ భద్రత్తతోపాటు, సున్నితమైన కేంద్రాలను గుర్తించి, అక్కడ సీసీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్ ద్వారా నిరంతర నిఘా ఉంచాం. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ఎవరినీ అనుమతించబోము.

**ముందస్తు చర్యలు:**

ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ఇప్పటికే 189 మంది రౌడీషీటర్లను బైండోవర్ చేయగా, 49 లైసెన్స్డ్ ఆయుధాలను డిపాజిట్ చేయించినట్లు సీపీ తెలిపారు. ఇప్పటివరకు ఎన్నికల నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి 13 కేసులు నమోదయ్యాయి. నగదు, మద్యం పంపిణీని అరికట్టేందుకు 23 ప్రత్యేక బృందాలు నిరంతరం పెట్రోలింగ్ తోపాటు వాహన తనిఖీలు చేస్తున్నాయన్నారు.

**స్ట్రాంగ్ రూమ్ భద్రత:**

11వ తేదీన పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను ఎస్సారార్ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌కు తరలిస్తాము. 13వ తేదీ కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు అక్కడ మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

**సమాచారం కోసం:**

ఎన్నికల ఉల్లంఘనలు లేదా అవాంఛనీయ సంఘటనలపై ప్రజలు కంట్రోల్ రూమ్ నెంబర్లు 87126 70744, 87126 70745 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని సీపీ కోరారు. ఓటర్లు ఎవరికీ భయపడకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.




**జీహెచ్ఎంసీ:** శంషాబాద్, రాజేంద్రనగర్, చార్మినార్, ఖైరతాబాద్, గోల్కొండ, సికింద్రాబాద్

**మల్కాజిగిరి కార్పొరేషన్ (ఎంఎంసీ):** మల్కాజిగిరి, ఎల్బీనగర్, ఉప్పల్

**సైబరాబాద్ కార్పొరేషన్ (సీఎంసీ):** కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్

# నయా నగరం

## గ్రేటర్.. ఇక తీన్మార్

## మూడు ముక్కలు.. ఆరు జోన్లు

### గ్రేటర్ సైబరాబాద్, గ్రేటర్ మల్కాజ్ గిరి కార్పొరేషన్లు

### 17 ఏళ్ళ తర్వాత ప్రత్యేక అధికారుల పాలన..

### సీఎం రేవంత్ మార్క్.. ఆరునెలల్లోనే ఎన్నికలు

## జనాభా @ రూ.1.34 కోట్లు


పాత జీహెచ్ఎంసీలో దాదాపు కోటి మంది జనాభా ఉండేది. ప్రస్తుత జీహెచ్ఎంసీలో 1.34కోట్ల మంది జనాభా ఉంది. అప్పుడు 150 డివిజన్లు ఉండగా.. డివిజన్ల పునర్విభజనలో అవి 253కు పెరిగాయి. పాత నగరంలో జనాభా అధికంగా ఉన్నందున.. డివిజన్ల సంఖ్య దాదాపు రెట్టింపయిందని అధికారులు చెబుతున్నారు. గ్రేటర్‌లో విలీనమైన 27 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో జనాభా అంతంతమాత్రమే. పాత గ్రేటర్‌తో పోలిస్తే.. ఆయా స్థానిక సంస్థలు రెట్టింపు విస్తీర్ణంలో ఉన్నాయి. జనాభా మాత్రం 30లక్షలే. వాటి పరిధిలో 47 డివిజన్లు ఏర్పాటయ్యాయి. గతేడాది డిసెంబరు 3న జీహెచ్ఎంసీ 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 డివిజన్లతో అతిపెద్ద నగరపాలక సంస్థగా ఆవిర్భవించింది. ప్రస్తుత జీహెచ్ఎంసీని 70లక్షల జనాభాతో కూడిన ఆరు జోన్లకు పరిమితం చేసి.. సగటున 35లక్షల జనాభా ఉండేట్లు.. మల్కాజిగిరి, సైబరాబాద్ కార్పొరేషన్లను మూడు జోన్ల చొప్పున ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం.



**హైదరాబాద్, మహా:** గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రస్తుత పాలకవర్గ పదవీకాలం ముగియగా.. ఇప్పటికే విస్తరించిన ప్రాంతాలతో కొత్త రూపు రానుంది. 300 డివిజన్లతో దేశంలోనే అతి పెద్ద మహానగరంగా విస్తరించిన జీహెచ్ఎంసీని రాష్ట్ర ప్రభుత్వం మూడు కార్పొరేషన్లుగా విభజించనుంది. ఈ నేపథ్యంలో.. ఆయా కార్పొరేషన్లు ఎలా ఏర్పాటు కానున్నాయి.. వాటి పేర్లు ఏంటి.. ఎంత జనాభాతో ఏర్పాటు కాబోతున్నాయనే ప్రశ్నలు నగరవాసుల్లో ఆసక్తి రేకిస్తున్నాయి. అదే సమయంలో ప్రస్తుత కార్పొరేటర్ల పదవీకాలం పూర్తవడంతో.. కొత్త పాలనపై చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ తనదైన మార్క్ తో గ్రేటర్ హైదరాబాద్ రూపం మార్చగా, ఇపుడు కొత్త కార్పొరేషన్లపై చర్చ జరుగుతోంది.

## 17 ఏళ్ల తర్వాత ప్రత్యేక అధికారి పాలన

హైదరాబాద్ నగరంలో 17 ఏళ్ల తర్వాత ప్రత్యేక అధికారి పాలన రాబోతుంది. పాలకమండలి లేనప్పుడు.. మేయర్‌కు సమాన హోదాలో ప్రభుత్వం స్థానిక సంస్థలకు ప్రత్యేక అధికారులను నియమించి.. పరిపాలనను నిర్వర్తిస్తుంది. చివరి సారిగా 2008 సెప్టెంబరు 4 నుంచి 2009 డిసెంబరు 4 వరకు ఎస్.పి.సింగ్ కమిషనర్, ప్రత్యేక అధికారి హోదాలో జీహెచ్ఎంసీ పరిపాలన చేపట్టారు. ఆయనకు ముందు.. అంటే 12 మున్సిపాలిటీలను హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేసి జీహెచ్ఎంసీని ఏర్పాటు చేసినప్పుడు.. గ్రేటర్ హైదరాబాద్ మొట్టమొదటి కమిషనర్, ప్రత్యేక అధికారిగా సీవీ.ఎస్.కె.శర్మ నియామకం అయ్యారు. ఆయన 2007 ఏప్రిల్ 16 నుంచి 2008 సెప్టెంబరు 4 వరకు పని చేశారు.



# గంజాయి సాగు చేసినందుకు ఐదేళ్ల జైలు శిక్ష

**ఆదిలాబాద్ మహా:** గంజాయి సాగు చేసిన వ్యక్తికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, ఐదువేల రూపాయల జరిమానా విధిస్తూ ఒకటవ అదనపు జిల్లా న్యాయమూర్తి డా శివరామ్ ప్రసాద్ కీలక తీర్పు వెలువరించినట్టు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. గంజాయి సాగు చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవన్నారు.ఆదిలాబాద్ జిల్లా బోథ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సోనాలా గ్రామ శివారులో సర్వే నెంబర్ 144/ఏ లో కసరే లింగబాయి కి చెందిన పొలాన్ని నిందితుడు ఆత్రం శ్రీకాంత్ కౌలుకు తీసుకొని, మొక్కజొన్న పంట సాగు చేస్తున్నాడన్నారు. అయితే పంట మధ్యలో గంజాయి మొక్కలను సాగు చేస్తున్నాడనే సమాచారంపై 2023లో అప్పటి ఎస్సై ఎస్. కే. రవీందర్ తహసీల్దార్‌కు సమాచారం ఇచ్చి, పోలీసు బృందంతో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. అక్కడ 17 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకొని, గంజాయి అక్రమ సాగు చేసినందుకు నిందితుడిపై కేసు నమోదు చేశారు.ఈ కేసులో నిందితునికి శిక్ష పడేలా పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంజయ్ కుమార్ వైరాగరే కోర్టులో బలమైన వాదనలు వినిపించారు. కోర్టు మానిటరింగ్ సిస్టమ్ ఎస్సై బాఖీ, కోర్ట్ డ్యూటీ అధికారి శ్రీనివాస్, లైజన్ ఆఫీసర్ జి. పండరి కృషిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి సాగు వంటి చట్టవిరుద్ధ చర్యలు సమాజానికి హానికరమని, మత్తు పదార్థాల పెంపకం, సరఫరా, విక్రయం వంటి అక్రమ కార్యకలాపాలపై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారెవ్వరూ శిక్ష నుండి తప్పించుకోలేరని హెచ్చరించారు. యువత చెడు అలవాట్లకు, అక్రమ వ్యాపారాలకు దూరంగా ఉండి, చట్టాన్ని గౌరవిస్తూ సుసంస్కృత సమాజ నిర్మాణంలో భాగస్వాములవ్వాలని ఎస్పీ సూచించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ సేఫ్టీ భరోసా కార్యక్రమం

- రేష్మ ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో
- హాజరైన విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపకులు
- హర్షం వ్యక్తం చేసిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్



**బెల్లంపల్లి,మహా:** ప్రభుత్వ డిగ్రీ & పీజీ కళాశాలలో మంగళవారం ఉదయం డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో కోఆర్డినేటర్ రేష్మ విద్యార్థిని విద్యార్థులకు ఉమెన్ సేఫ్టీ భరోసాకార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థుల పట్ల వారి యొక్క ప్రస్తుత నిజజీవితంలో సమాజంలో ఏవిధంగా నీళ్ల తొక్కుకోవాలి, సేఫ్టీ ప్రికాషన్స్ అనేటివి ఏవిధంగాపాటించాలి,కుటుంబీకులకు సమాజంలో ఇతరులకు తనదైన శైలిలో అవిధగాహన కల్పించడం కొరకు మంగళవారం నాడు కళాశాలలో ఉమెన్ సేఫ్టీ భరోసా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు ఈ కార్యక్రమంలోకళాశాలవిద్యార్థినివిద్యార్థులు అధ్యాపకులు,సూపర్డెంట్ శ్రీనివాస్ బోధనేతరసిబ్బంది పాల్గొన్నారు.

# బెల్లంపల్లి బల్దియా పోరుకు సర్వం సన్నద్ధం

- సిబ్బందికి సామాగ్రిని అందజేసిన ఎన్నికల అధికారులు
- ఏర్పాట్లను పరిశీలించిన ఆర్ వో సంపత్ రెడ్డి, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పరిశీలకుడు గంగాధర్, బెల్లంపల్లి ఎసీపీ రవికుమార్



**బెల్లంపల్లి మహా, మహా:** బెల్లంపల్లి బర్దియా పోరుకు ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేసి సిబ్బందికి ఓటింగ్ ఓటింగ్ సామాగ్రిని మంగళవారం నాడు అందజేసి కేటాయించిన పోలింగ్ స్టేషన్లకు తరలించారు. బెల్లంపల్లి మున్సిపాలిటీలో 34 వార్డులలో 44,575 ఓటర్లుఉండగా 68 పోలింగు స్టేషన్లను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణకు గాను 340 సిబ్బందిని కేటాయించగా బందోబస్తు కోసం 200 పోలీసులను కేటాయించారు. సిబ్బందికి సంబంధిత ఓటింగ్ సామాగ్రిని అందజేయడానికి బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ఏరియా జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పంపిణీ కేంద్రంగా సిబ్బందికి అందజేశారు. ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు గాను బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ పోలీసు సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎన్నికల సామాగ్రిని అందజేసే కార్యక్రమంలో బెల్లంపల్లి ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పరిశీలకుడు గంగాధర్, ఆర్ ఒ సంపత్ రెడ్డి, తహసిల్దార్ లావుడియా కృష్ణ ,ఎసిపి రవికుమార్ లు పర్యవేక్షించారు.

# తెలంగాణ రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతుంది

- ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి
- మంచిర్యాల జిల్లాలో ఓటమి భయంతోనే పోలీసులతో వేధింపులు
- బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్

**మంచిర్యాల, మహా :** తెలంగాణ రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతుందని బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ వ్యాఖ్యానించారు. మంగళవారం మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు వివాసంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముఖ్యంగా చెన్నూరు ఎమ్మెల్యే, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు మద్యం, డబ్బులు పంచుతున్నారని ఆయన ఆరోపించారు. 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు పరచడం చాతకాక విమర్శించిన వారిని అణచివేసేందుకు ప్రయత్నం చేస్తుందని వెల్లడించారు. చెన్నూరు, క్యాతన్ పల్లి మునిసిపాలిటీలలో ఓటమి భయంతో మంత్రి విచ్చలవిడిగా డబ్బులు వెదజల్లుతున్నాడని ఆరోపించారు. రామకృష్ణాపూర్ 13 వ వార్డు, 16 వ వార్డులలో మంత్రి పిఏ రమణ రావు 15 లక్షల చొప్పున డబ్బులు పంచుతున్నారని ఆరోపించారు.జిల్లాలో ఎలక్షన్ కమిషన్ నిద్రమత్తులో ఉందని వెల్లడించారు. మంత్రి పిఏ రమణ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జగన్నాథ్ లాడ్జిని హెడ్ క్వార్టర్ చేసి డబ్బులు పంచడం వృత్తిగా పెట్టుకున్నాడని వివరించారు. అంతేకాకుండా నియోజకవర్గంలో కుల సంఘాలను ప్రలోభాలకు గురిచేస్తూ వారికి తైలాలు ఇస్తూ సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం జిల్లాలో మంత్రిదే వేద వాక్కుగా వ్యవహారం ఉందని అన్నారు. ప్రజా ప్రభుత్వం, ప్రజా హక్కులు, విద్య, ఆరోగ్యం, నివాసం, ఉపాధి అవకాశాలు కావాలి అంటే భారత రాష్ట్ర సమితి కారు గుర్తుకు ఓటు వేయాలని మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, సుభాష్, సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# బండ్ పై నిర్మాణ పనులను ప్రారంభించండి

## అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

## బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్





**హన్మకొండ మహా;** హన్మకొండ వడ్డేపల్లి బండ్ పై ఈట్ స్ట్రీట్ నిర్మాణ పనులను ప్రారంభించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం నగర పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నిర్మాణాలు పూర్తి చేసుకున్న రోడ్డు డ్రైన్ ల నిర్మిత పనులను వాటి నాణ్యత ప్రమాణాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ నిర్మాణాలు పూర్తి చేసిన సి సి రోడ్లు, డ్రైన్ల బిల్లుల చెల్లింపుల కోసం ప్రత్యక్షం గా వీక్షించి కొలతలు వేసి పరిశీలించారు. కాజీపేట వెజిటేబుల్ మార్కెట్ తో పాటు జవహర్ కాలనీ ప్రాంతం లో బిల్లుల చెల్లింపు కోసం పరిశీలించి,కాజీపేట చర్చి వద్ద డ్రైన్ ను పరిశీలించారు అనంతరం వడ్డేపల్లి బండ్ పై ఈట్ స్ట్రీట్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేసి నిర్మాణాన్ని ప్రారంభించేలా చూడాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ రవికుమార్ డి ఈ సారంగం ఏ ఈ లు హరికుమార్ రామన్న వర్క్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు





# పోలింగ్ సామగ్రి తరలింపు

## కలెక్టర్ పలు సూచనలు

**ఆదిలాబాద్ మహా:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా స్థానిక టీటీడీసి కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం పరిశీలించారు. ఎన్నికల విధులకు హాజరైన ప్రిసైడింగ్ అధికారులు , సహాయ ప్రిసైడింగ్ అధికారుల కు పలు సూచనలు చేస్తూ, సామగ్రి పంపిణీ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించారు.ఎన్నికల విధుల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు, పేపర్ సీల్స్, స్టేషనరీ కిట్‌లను స్వీకరించే సమయంలోనే సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, లోపాలు గమనించినట్లయితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది కేటాయించిన వాహనాల్లో సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని స్పష్టం చేశారు. పోలింగ్ అనంతరం డైరీలు, రిజిస్టర్లు, సీల్ చేసిన బ్యాలెట్ బాక్సులను నిబంధనల ప్రకారం స్వీకరించేందుకు రిసెప్షన్ కౌంటర్లను పకడ్బందీగా సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల అమలులో ఎలాంటి అజాగ్రత్త వహించినా లేదా విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించినా సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలింగ్ సిబ్బంది తమ బాధ్యతలను నిష్పక్షపాతంగా, నిబంధనలకు లోబడి నిర్వర్తించాలని సూచించారు. ప్రతి దశలో చెక్‌లిస్టులను అనుసరిస్తూ సామగ్రి స్వీకరణ, పోలింగ్ నిర్వహణ, రిసెప్షన్ ప్రక్రియలను క్రమబద్ధంగా పూర్తి చేయాలని ఆదేశించారు. శాంతియుత, స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు హనుమంతు నాయక్, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్, మున్సిపల్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# ఈనెల 20 వరకే సీసీఐ పత్తి కొనుగోళ్లు

**ఆదిలాబాద్,మహా:** ఈనెల 20 వరకు మాత్రమే సీసీఐ చే పత్తి కొనుగోళ్ళు జరుగుతాయని ఆదిలాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. అలాగే కపాస్ కిసాన్ యాప్ లో రైతు రిజిస్ట్రేషన్ కూడా క్లోజ్ చేసినట్టు తెలిపారు. ఇదివరకే యాప్ లో నమోదు చేసుకున్న పత్తి రైతులు మాత్రమే కనీస మద్దతు ధరల ప్రయోజనాన్ని పొందడానికి ఈనెల 20వ తేదీలోపు సీసీఐ కొనుగోలు కేంద్రంలో తమ పత్తిని విక్రయించవచ్చన్నారు. ఇందుకు స్లాట్ బుక్ చేసుకొని పత్తిని త్వరగా విక్రయించుకోవాలని సూచించారు. ఇక కపాస్ కిసాన్ యాప్ లో కొత్త రిజిస్ట్రేషన్లకు అవకాశం లేదన్నారు.రైతులు గమనించి వ్యవసాయ మార్కెటింగ్ శాఖకు సీసీఐ కి సహకరించాలని కోరారు.

# ఈనెల 12న బెల్లంపల్లిలో బాడీ బిల్డింగ్ పోటీలు

**బెల్లంపల్లి ,మహా:** బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి కళావేదిక ఆడిటోరియంలో ఈనెల 12వ తేదీన నాలుగు జిల్లాల స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు జరుగుతాయని స్కై జిమ్ నిర్వాహకులు పి. సదానందం తెలిపారు. తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ సౌజన్యంతో స్కై జిమ్ ఆధ్వర్యంలో జరిగే ఈ పోటీలలో ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన బాడీ బిల్డర్లు పాల్గొంటారని ఆయన తెలిపారు. పట్టణంలోని క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న జంగా రాఘవరెడ్డి

**వరంగల్ మహా;** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో మంగళవారం ఉదయం తెలంగాణా రాష్ట్ర సహకార నూనె గింజలు, పెంపకం దారుల సమాఖ్య చైర్మన్ జంగా రాఘవరెడ్డి దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. జంగా రాఘవరెడ్డి తన జన్మదినోత్సాన్ని పురస్కరించుకొని ఆలయానికి విచ్చేసిన జంగా రాఘవరెడ్డి దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. ముందుగా ఆది శంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో అర్చకులు టక్కర్సు సత్యం ఆధ్వర్యంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాలు బహూకరించి ప్రసాదములు అందజేయడం జరిగిందని ఆలయ కార్య నిర్వహణాధికారి సహాయ కమీషనర్ రామల సునీత తెలిపారు.

# ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**వరంగల్ మహా;** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం పరిశీలించారు. వర్ధన్నపేట ఎన్నికలకు సంబంధించి వర్ధన్నపేట మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో, నర్సంపేట మునిసిపల్ ఎన్నికలకు సంబంధించి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా, ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియలు సజావుగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు తదితర ఎన్నికల సామగ్రి క్రమబద్ధంగా అందేలా చూడాలని ఆదేశించారు. ప్రతి బ్యాలెట్ బండిల్ పై సీల్, అధికారుల సంతకాలు తప్పనిసరిగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లు, ఎన్నికల సామగ్రి సరఫరా వ్యవస్థ, రిసెప్షన్ రూమ్ కార్యకలాపాలను కలెక్టర్ పరిశీలించారు. అలాగే, సిబ్బందికి తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు తదితర అన్ని మౌలిక సదుపాయాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా, ఎన్నికల సంఘం నిబంధనలను తూచ తప్పకుండా పాటిస్తూ, చెక్లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని సామగ్రి అందిందా లేదా జాగ్రత్తగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. సిబ్బంది నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరేలా పర్యవేక్షించాల్సిన బాధ్యతఅధికారులకు అప్పగించారు. అలాగే పోలింగ్ సామగ్రి, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లను తరలించే సమయంలో సాయుధ పోలీసు బందోబస్తు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తిన సందర్భంలో వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం కలెక్టర్ క్షేత్ర స్థాయిలో వర్ధన్నపేట, నర్సంపేట లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక హరిత పోలింగ్, వృద్ధాలను రియూజ్ చేస్తూ ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాలకు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, ఆర్డీఓ సుమ, డిబిసిడిఓ పుష్పలత, మునిసిపల్ కమిషనర్ సుధీర్ కుమార్, తహసీల్దార్ విజయ్ సాగర్, ఎంపిడిఓ వెంకట రమణ, సంబంధిత ఎన్నికల అధికారులు, రెవెన్యూ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

**బెల్లంపల్లి, మహా :** ఈనెల 13వ తేదీన మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో బెల్లంపల్లికి చెందిన తమ విద్యార్థులు ఎంపికైనట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ కోచ్ సల్పల సంతోష్ తెలిపారు కే.దీక్ష,యు. సాయి యశ్వంత్, ఎం. సహస్య,ఎండి. గౌసుద్దీన్,కే. సహస్ర, బి. విష్ణువర్ధన్ ఈనెల 6వ తేదీన బెల్లంపల్లి జనరల్ వెల్ఫేర్ కాలేజీ క్రీడా మైదానంలో జరిగిన చీఫ్ మినిస్టర్ కప్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని ఆయన తెలిపారు. తమ అసోసియేషన్ క్రీడలకు పెద్దపీట వేస్తుందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాలను పరిశీలించిన సిపి

**వరంగల్ హన్మకొండ, మహా;** మున్సిపల్ నేపథ్యంలో పరకాల మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పరకాల మండల కేంద్రంలోని ప్రవైయిట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ సామగ్రి పంపిణీ జరుగుతున్న తీరుపై పోలీస్ సంబంధిత అధికారులను వివరాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం ఇదే కళాశాలలో ఏర్పాటు ఎన్నిక లెక్కింపు కేంద్రాలతో పాటు, బ్యాలేట్ బాక్స్‌లను భద్రపరిచే స్ట్రాంగ్ రూంలను పోలీస్ కమిషనర్ అడిషినల్ కలెక్టర్ రవి తో కలసి పరిశీలించారు. ముఖ్యంగా ఓట్ల లెక్కింపు జరిగే కేంద్రంలో చేయాల్సిన ఏర్పాట్ల పై పోలీస్ సంబంధిత రెవేన్యూ అధికారులకు పలు సూచనలు చేయగా, లెక్కింపు సజావుగా కోనసాగేందుకు తీసుకోవాల్సిన ముందస్తూ జాగ్రత్త చర్యలపై పోలీస్ కమిషనర్ పర్కాల ఏసిపి సతీష్ బాబుకు అదేశాలు జారీచేసారు. అదే విధంగా బ్యాలెట్ బాక్స్‌లను భద్రపర్చే స్ట్రాంగ్ రూంలను సైతం పోలీస్ కమిషనర్ పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎన్నికలను సజావుగా, ప్రశాంతవంతమైన వాతవరణం నిర్వహించేందుకుగా అధికారులందరు సన్నద్ధం కావాలని, ఎవరైన ఎన్నికల నియమాలను అత్రికమించకుండా జాగ్రత్త పడాలని సీపి పోలీస్ అధికారులను అదేశించారు. అనంతరం.... స్టేషన్ ఘన్పూర్ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ సామగ్రి పంపిణీ జరుగుతున్న తీరుపై పోలీస్ సంబంధిత అధికారులను వివరాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం ఇదే కళాశాలలో ఏర్పాటు ఎన్నిక లెక్కింపు కేంద్రాలతో పాటు, బ్యాలేట్ బాక్స్‌లను భద్రపరిచే స్ట్రాంగ్ రూంలను పోలీస్ కమిషనర్ అడిషినల్ కలెక్టర్ పింకేష్ కుమార్, వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో కలసి పరిశీలించారు. ముఖ్యంగా ఓట్ల లెక్కింపు జరిగే కేంద్రంలో చేయాల్సిన ఏర్పాట్ల పై పోలీస్ సంబంధిత రెవేన్యూ అధికారులకు పలు సూచనలు చేయగా, లెక్కింపు సజావుగా కోనసాగేందుకు తీసుకోవాల్సిన ముందస్తూ జాగ్రత్త చర్యలపై పోలీస్ కమిషనర్ ఘన్పూర్ ఏసిపి భీం శర్మకు అదేశాలు జారీ చేసారు. పోలీస్ కమిషనర్ వెంట స్థానిక ఆర్డీఓ లు, ఏసిపి లు సతీష్ బాబు నాగయ్య అనంతయ్య ఇన్‌స్పెక్టర్లు క్రాంతి కుమార్, రంజిత్ కుమార్, వేణు, శ్రీనివాస్ రెడ్డి, చంద్రమోహన్ ఎస్.ఐ అశోక్ కూమార్ తో పాటు ఇతర పోలీస్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తో పాటు ఎస్.ఐలు ఇతర పోలీస్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గోన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**పోలింగ్ జరిగే ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు సెలవు .. ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కోవాలి.. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ మహా;** వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేట లలో బుధవారం జిల్లాలో రేపు నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు..జిల్లా వ్యాప్తంగా మొత్తం 42 వార్డులు ఉండగా, 51,224 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నట్లు తెలిపారు. ఇందులో వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలో 12 వార్డులు 10,526 మంది ఓటర్లు, నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 30 వార్డులు 40,698 మంది ఓటర్లు, ఉన్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు.పోలింగ్ నిర్వహణ కోసం జిల్లాలో మొత్తం 30 పోలింగ్ లొకేషన్లలో 80 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు అందులో 60 నర్సంపేట, 20 వర్ధన్నపేట పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. వీటిలో 22 సున్నితమైన, 27 సమస్యాత్మక 06 హైపర్ సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లను గుర్తించి ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టామని చెప్పారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో లైవ్ వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 17 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించినట్లు తెలిపారు. అయితే, అన్ని పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపు లు వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. వోటింగ్ శాతం పెంచడానికి నర్సంపేటలో 2, వర్ధన్నపేటలో 2 ప్రత్యేక పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో ఒకటి గ్రీన్ పోలింగ్ బూత్ కాగా, మరొకటి మున్సిపాలిటీ పరిధిలోని సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్, శానిటేషన్, ప్లాస్టిక్ రీసైక్లింగ్ విధానంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలింగ్ బూత్ అని అన్నారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామక ప్రక్రియ పూర్తయ్యిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 96 మంది ప్రిసైడింగ్ అధికారులు, 286 మంది ఇతర పోలింగ్ అధికారులు (రిజర్వ్‌తో కలిపి) నియమించామని చెప్పారు.190 మంది పోలీసు అధికారులు సిబ్బందిని నియమించినట్లు తెలిపారు

**అధికారులు, కౌంటింగ్ సిబ్బంది కి ప్రత్యేక శిక్షణ**

ఎన్నికలకు 18 మంది రిటర్నింగ్ అధికారులు, 18 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నియమించామని, కౌంటింగ్ సిబ్బందిని ముందుగానే గుర్తించి అవసరమైన శిక్షణ అందించినట్లు వెల్లడించారు.

**ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ పూర్తి**

కౌంటింగ్ నిర్వహణ కోసం జిల్లాలో రెండు కౌంటింగ్ కేంద్రాలను గుర్తించి నోటిఫై చేసినట్లు తెలిపారు. వర్ధన్నపేట మున్సిపాలిటికి వర్ధన్నపేట మునిసిపల్ కార్యాలయంలో, నర్సంపేట మున్సిపాలిటీకి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డులలో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా ప్రాంగణాల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు కూడా సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.బ్యాలట్ బాక్సులు, బ్యాలట్ పేపర్లు సహా ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ పూర్తయ్యిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియపై పర్యవేక్షణ కోసం అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

**శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు**

ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో మొత్తం 7 జోనల్ అధికారులు, 4 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 6 స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ (ఎస్ఎస్‌టీలు) ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని చెప్పారు. సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ నిబంధనలు అమలులో ఉన్నాయని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం పోలింగ్ జరిగే మున్సిపాలిటీ ప్రాంతాల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, వాణిజ్య సంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రతి అర్హత కలిగిన ఓటరు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగస్వాములవ్వాలని కలెక్టర్ కోరారు.

**సమన్వయంతో సహకరించాలి**

ఎన్నికల నిర్వహణలో ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అధికార యంత్రాంగం సమన్వయంతో సహకరించి మున్సిపల్ ఎన్నికలను శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు తోడ్పడాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద విజ్ఞప్తి చేశారు

## తొర్రూరు మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం



**తొర్రూరు మహా ;** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నేడు తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో 16 వార్డులకు సంబంధించి ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసినట్లు మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ తెలిపారు. డివిజన్ కేంద్రంలోని ఆర్యభట్ట పాఠశాలలో మంగళవారం ఎన్నికల సామగ్రిని పంపిణీ సిబ్బందికి పంపిణీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ...16 వార్డులకు గాను 32 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. నేటి ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు.194 మంది సిబ్బంది ఎన్నికల విధులకు హాజరవుతారని తెలిపారు. 34 మందిని అత్యవసర సేవల కింద రిజర్వ్ చేశామని చెప్పారు. ఇందులో 16 వార్డులకు సంబంధించి 32 పోలింగ్ స్టేషన్లలో అదనపు భద్రతను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా చూస్తామని కమిషనర్ తెలిపారు. పోలింగ్ స్టేషన్లలో భద్రతా పరమైన చర్యలు కట్టుదిట్టం చేశామని, సమస్యాత్మకంగా గుర్తించిన పోలింగ్ స్టేషన్లకు 1:5 నిష్పత్తిలో అదనపు భద్రతను ఏర్పాటు చేశామన్నారు. మిగతా పోలింగ్ స్టేషన్లకు 1:2 పద్ధతిలో భద్రతను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని ఆర్డిఓ గణేష్ పరిశీలించారు. కార్యక్రమంలో ఎన్నికల ప్రత్యేక అధికారి శ్రీనివాస రావు, తహసిల్దార్ గడీల శ్రీనివాస్, ఎంపీడీవో కూస వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## తొర్రూరు ఆర్టీసీ పని తీరు అభినందనీయం

**ప్రశంసించిన ఆర్టీసీ ఈడీ సాల్మన్ రాజ్**



**తొర్రూరు మహా :** మేడారం జాతరకు తొర్రూరు నుండి మేడారం వరకు ఆర్టీసీ బస్సుల్లో భక్తులను సురక్షితంగా తరలించడం అభినందనీయమని ఆర్టీసీ ఈడి సాల్మన్ రాజు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమ్మక్క సారలమ్మ మహా జాతర ను విజయవంతం చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని వరంగల్ ఆర్ఎం విజయ భాను అధ్యక్షతన జడ్ఎస్ టిసి లో జరిగిన మేడారం సక్సెస్ మీట్ లో తొర్రూరు ఆర్టీసీ డిపో మేనేజర్ పద్మావతి ని అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతర అయిన మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతరకు వచ్చే భక్తులను సురక్షితంగా తీసుకువచ్చి అమ్మ వార్ల దర్శనం అనంతరం తమ తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడంలో టీజీఎస్ఆర్టిసి విజయవంతమైందన్నారు.తొర్రూరు డిపో నుండి సుమారు 100 బస్సు సర్వీస్ లు నడిపి ఏలాంటి బ్రేక్ డౌన్, యాక్సిడెంట్లు లేకుండా డిపోకు అధిక ఈపీకే ను కెఎంపిఎల్ ను తీసుకురావడానికి డిఎం పద్మావతి కృషి అభినందనీయమన్నారు. సంస్థ ఎంత క్లిష్టమైన టాస్కులు ఇచ్చిన కూడా తొర్రూర్ డిపో మేనేజర్ పద్మావతి ముందు వరుసలో ఉండడమే కాకుండా టాస్క్ ను విజయవంతం చేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం మహేష్, ఎం ఎఫ్ విజయ్ కుమార్, ఎస్టిఐ రజిత రెడ్డి, ఎస్టిఐ, ఏడిసీలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పోలింగ్‌కు సర్వం సిద్ధం

- హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్
- పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించిన కలెక్టర్



**హన్మకొండ మహా;** పురపాలక ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. హన్మకొండ జిల్లాలోని పరకాల పురపాలక సంఘంలోని 22 వార్డులకు బుధవారం పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. మంగళవారం పరకాల లోని గణపతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ కోసం డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద పోలింగ్ మెటీరియల్ తీసుకొని సరి చూసుకుంటున్న ఎన్నికల సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి ఎంతమంది పిఓలు, ఏపీవోలు ఓపివోలు, మైక్రో అబ్జర్వర్లు హాజరు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూమును పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపునకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. కౌంటింగ్ సంబంధించిన ఏర్పాట్లను గురించి జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, పరకాల మున్సిపల్ కమిషనర్ అంజయ్య లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ప్రొజెక్టర్ స్క్రీన్ పెట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పరకాల మున్సిపాలిటీలోని 22 వార్డు స్థానాలకు 44 పోలింగ్ కేంద్రాలలో ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. కౌంటింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. పోలింగ్ సామగ్రితో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పరకాల మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది బస్సులలో బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా పరకాల తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో రవీందర్, టిపిఓ సుష్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గంగపుత్రులు సామాజికంగా రాజకీయంగా ఎదగాలి

**ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్**



**వరంగల్ మహా;** గంగపుత్రులు సామాజికంగా రాజకీయంగా, ఆర్థికంగా, ఎదగాలని అప్పుడే హక్కులు సాధించుకుంటారని ముషీరాబాద్ ఎం ఎల్ ఏ ముఠా గోపాల్ అన్నారు. నగరంలోని ములుగు రోడ్ లోని గంగా గార్డెన్ లో తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర (బెస్త) సంఘం వరంగల్ జిల్లా 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు పాక ఓంప్రకాష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా హాజరైన ఎం ఎల్ ఏ ముఠా గోపాల్ మాట్లాడుతూ గంగపుత్రులు తమ వృత్తిని (చేపలు పట్టడం, అమ్మడం ) కాపాడుకుంటూ ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను గంగపుత్రులు వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. గంగపుత్ర మహిళలు సైతం వృత్తి ని దైవంగా భావించి ప్రభుత్వం అందజేస్తున్న రుణాలను పొంది అభివృద్ధి చెందాలని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు గడప శ్రీహరి మాట్లాడుతూ ముదిరాజులకు మంద బలం ఉండవచ్చు కానీ, గంగపుత్రులకు బుద్ధిబలం ఉందన్నారు. గంగపుత్రులను బిసి ఏ నుండి ఎస్ టి జాబితాలోకి మార్చేందుకు తాము కృషి చేస్తున్నామని ఇందుకు జిల్లా సంఘాలను కలుపుకుని ముందుకు వెళ్తున్నామని అన్నారు. వరంగల్ జిల్లా గంగపుత్ర సంఘం గత 26 సంవత్సరాల నుండి డైరీ తీయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సనత్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాక వెంకటేశ్వర్లు, డైరీ కన్వీనర్ పద్మ మహిపాల్,రాష్ట్ర యువజన అధ్యక్షులు అంబటి మల్లయ్య సుధాకర్, గోపు సుధాకర్,తత్తరి లక్ష్మణ్, గుంటి కొమురెల్లి దగ్గుల శంకర్, చెరుకు సత్యనారాయణ,కమిటీ నాయకులు, గంగపుత్ర సంఘీయులు తదితరులు పాల్గొన్నారు.

## బల్దియాకు చేరిన 15 కొత్త వాహనాలు



**వరంగల్ మహా;** వరంగల్ మహానగర పాలక సంస్థ (జీడబ్ల్యూఎంసీ) చివరికి తాను అనుకున్నదే సాధించింది. ఒకసారి మోసపోయినా వెంటనే అప్రమత్తమైన బల్దియా అధికారులు సరైన మోడల్ వాహనాలను రప్పించడంలో విజయవంతమయ్యారు. కొంతకాలం క్రితం బల్దియా అవసరాల నిమిత్తం టాటా ఏస్ గోల్డ్ వాహనాల సరఫరా బాధ్యతలను హకా అనే ఏజెన్సీకి అప్పగించారు. అయితే ఆ ఏజెన్సీ నిబంధనలకు విరుద్ధంగా సాధారణ టాటా ఏస్ వాహనాలను పంపించి బల్దియాను మోసం చేయాలని ప్రయత్నించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయాన్ని గమనించిన బల్దియా అధికారులు వెంటనే స్పందించి, సరఫరా చేసిన వాహనాలను తిరస్కరించారు. కోట్ చేసిన మోడల్ కు భిన్నంగా వాహనాలు పంపడం పై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఒప్పందం ప్రకారం టాటా ఏస్ గోల్డ్ వాహనాలనే సరఫరా చేయాలని స్పష్టం చేశారు. గతంలో పంపిన వాహనాల ధరల్లో తేడా ఉంటే ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందేనని హెచ్చరికలు జారీ చేశారు. బల్దియా కు హకా ఏజెన్సీ చేసిన మోసాన్ని మీడియాలో కథనాల ద్వారా వెలుగులోకి రాగా వ్యవహారం తీవ్ర చర్చనీయాంశమైంది. అనంతరం అధికారులు మరింత అప్రమత్తమై, సరైన వాహనాల సరఫరాపై ఒత్తిడి పెంచారు. ఈ క్రమంలో మంగళవారం వరంగల్ బల్దియాకు సుమారు 15 వరకు కొత్త వాహనాలు చేరాయి. అవి కూడా బల్దియా కోరిన టాటా ఏస్ గోల్డ్ మోడల్ వాహనాలేనని అధికారులు చెబుతున్నారు. బల్దియా ప్రధాన కార్యాలయం ఎదుట కొత్త వాహనాలు బారులుగా నిలబడడం స్థానికంగా ఆసక్తిని కలిగించింది. వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిమిత్తం వాటిని తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కాగా గత అనుభవాల దృష్ట్యా వచ్చిన వాహనాలు నిజంగానే కోరిన మోడల్‌వేనా? లేక పాత తరహా వాహనాలకే 'గోల్డ్' స్టిక్కర్లు అతికించారా? అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. గతంలో మోసం చేసిన ఏజెన్సీ మరోసారి అదే తరహా ప్రయత్నం చేయదనే గ్యారంటీ లేదని కొందరు అభిప్రాయపడుతున్నారు.ఈసారి మాత్రం అధికారులు పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించి, ప్రతి వాహనం స్పెసిఫికేషన్లను ధృవీకరించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.



## బస్ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**హన్మకొండ మహా;** ఇటీవల పర్వతగిరి ప్రాంతంలో జరిగిన పాఠశాల బస్సు ప్రమాదానికి గురైన నేపథ్యంలో సీపీ ఆదేశాల మేరకు హన్మకొండ ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇందులో భాగంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీతారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం స్కూల్ బస్ డ్రైవర్ల కు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. స్కూల్ బస్సు డ్రైవర్లు మద్యం సేవించి వాహనము నడిపితే కఠినంగా వ్యవహరిస్తామని ఇన్స్పెక్టర్ పేర్కొన్నారు.



## నగరంలో ఫాగింగ్ పక్కాగా నిర్వహించాలి

**బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్**

**వరంగల్ మహా;** నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం నగర వ్యాప్తం గా ఉన్న 66 డివిజన్ లలో ఫాగింగ్ పక్కాగా నిర్వహించాలని బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ అర్బన్ మలేరియా అధికారులను ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో అర్బన్ మలేరియా అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం ఫాగింగ్ నిర్వహించాలని ప్రతి వార్డు లో ఇద్దరు సిబ్బంది చొప్పున మొత్తం గా 66 డివిజన్ లలో పని చేసేలా చూడాలని మలేరియా విభాగానికి చెందిన సిబ్బంది మాత్రమే వారి విధి నిర్వహణ చేపట్టాలని ఇతర విభాగాల్లో ఈ విభాగ సిబ్బంది పనులు చేయకూడదని,10 సిబ్బందిని ఫాగింగ్ కార్యకలాపాలు నిర్వహించడానికి కేటాయించాలని కమిషనర్ అన్నారు.ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్ , హెల్త్ ఇన్స్పెక్టర్ మధుకర్ హెల్త్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**జిల్లా కన్వీనర్ సోమిడి శ్రీనివాస్**



**వరంగల్ మహా;** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఫిబ్రవరి 12వ తేదీన జరుగు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని రైతు కార్మిక ఇతర ప్రజా సంఘాల నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం అబ్బనికుంట లోని తెలంగాణ రైతు సంఘం కార్యాలయంలో రైతు సంఘాల సమావేశం జరిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమెరికా ట్రంపు ప్రభుత్వానికి లొంగిపోయి ఆ దేశ వ్యవసాయ ఉత్పత్తులపై ఎలాంటి సుంకాలు లేకుండా దిగుమతి చేసుకొనుటకు వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్నది .ఈ ఒప్పందం వల్ల ఆ దేశ ఉత్పత్తులైన మొక్కజొన్న పత్తి సోయాబీన్ తదితర పంటలు పాల ఉత్పత్తులు భారతదేశంలోకి దిగుమతి అయితాయని ఎస్ కే యం నాయకులు అన్నారు. అమెరికా ప్రభుత్వం ఆ దేశ రైతాంగానికి వ్యవసాయ రంగానికి 50 శాతం సబ్సిడీ ఇస్తే భారత ప్రభుత్వం మూడు శాతం మాత్రమే సబ్సిడీ ఇస్తుందని వారు తెలియజేశారు.అమెరికా చౌకగా వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకుంటుందని ఫలితంగా మనదేశ రైతులు అమెరికా వాణిజ్య పంటలతో పోటీ పడలేక దివాలా తీస్తారని వారు అన్నారు.దేశ రైతాంగం 13 నెలలు నిరవధికంగా చేసిన రైతాంగ ఉద్యమ ఫలితంగా ఇచ్చిన హామీలను గాలి కుదిరిందని గాలికి వదిలిందని వారు విమర్శించారు.రైతు పండించిన పంటకు మద్దతు ధర గురించి మాట్లాడలేదు ఎరువుల సబ్సిడీ తగ్గించడం పైగా పురుగు మందుల ధరలు పెరగడం యూరియా కొరత సృష్టించడం మోడీ ప్రభుత్వం చేసింది అన్నారు. అలాగే కార్పొరేట్ బహుళ జాతి కంపెనీలకు అనుకూలంగా విత్తన చట్టంలో మార్పులు చేస్తున్నదని విద్యుత్ చట్టం 2025 తీసుకు వచ్చి వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ లేకుండా చేస్తున్నదని గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి ఉండే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకము రద్దుచేసి వి బి జి రాంజీ 2025 చట్టాన్ని తీసుకు వచ్చిందని బడ్జెట్లో ఈ పథకానికి నిధులు తగ్గించిందని వారు దుయ్యబట్టారు. అనంతరం కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్ కే యం జిల్లా కన్వీనర్లు సోమిడి శ్రీనివాస్ రాచర్ల బాలరాజు చిర్ర సూరి వల్లందాస్ కుమార్ సుధమల్ల భాస్కర్ టి యు సి ఐ నాయకులు కొత్తపల్లి రవి ఊరటి హంసల్ రెడ్డి ముఖిడి పీరయ్య బొజ్జం కర్ణాకర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి : మహా :** ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను, స్టాంగ్ రూమ్ లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్యసందర్శించారు.మంగళవారం కలెక్టర్ కోహిర్, సదాశివపేట లలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరును క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో పోలింగ్ సిబ్బందికి తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామి యానాలు ,ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేసారు. పీ.ఓ., ఓ.పీ. ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీయడంతో పాటు హాజరు నివేదికను పరిశీలించారు. ఎన్నికల పోలింగ్ సామాగ్రిని, బ్యాలెట్ బాక్స్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పోలింగ్ అధికారులు పరిశీలించుకోవాలని పోలింగ్ బృందాలకు కలెక్టర్ సూచించారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులకు ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని చెప్పారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆర్ఓలకు సూచించారు. అనంతరం ఆయా మున్సిపాలిటీలకు సంబంధించిన స్ట్రాంగ్ రూములను పరిశీలించి పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట రెవిన్యూ డివిజనల్ అధికారి దేవుజా, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, ఉన్నారు.

## అభివృద్ధి పనుల శంఖుస్థాపనలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల బాహాబాహి

**మంత్రి శ్రీధర్ బాబు కాలికి గాయం**

**కుషాయిగూడ, మహా :** ఉప్పల్ నియోజకవర్గంలోని అభివృద్ధి పనుల శంకుస్థాపనలో కాంగ్రెస్ బీఆర్ఎస్ నేతల బాహాబాహీ, తోపులాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో మంత్రి శ్రీధర్ బాబు కాలి చిటికెన వేలుకు గాయమైంది. దీంతో ఒక్కసారిగా ఉద్రికత పరిస్థితి నెలకొన్నది. నాయకులకు మంత్రి శ్రీధర్ బాబు వారించే క్రమంలో తోపులాటలో కాలుకు గాయమై రక్తస్రావం అయింది. నియోజకవర్గంలో పలు పనుల ప్రారంభం, శంఖుస్థాపనలకు మంత్రి శ్రీదర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పరస్పరం నినాదాలు చేసుకోవడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఒక దశలో ఇరు పార్టీల కార్యకర్తలు పరస్పరం దాడులకు దిగారు. ఘర్షణకు దిగిన కార్యకర్తలకు సర్ది చెప్పే ప్రయత్నంలో మంత్రి కాలికి గాయమైంది. బీఎల్ఆర్ జిందాబాద్ అంటూ బీఆర్ఎస్ నాయకులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పరమేశ్వర్ రెడ్డి అనుచరులు కొంత మంది ఎంపీఆర్ జిందాబాద్ అంటూ ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. దీంతో అక్కడున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్యకర్తలకు సర్ది చెప్పారు. దీంతో పోలీసులు ఇరు వర్గాలను అక్కడి నుండి పంపించారు. సాక్షాత్తు మంత్రి ముందే బాహాబాహు దిగడంతో అక్కడున్న స్థానికులు అవాకయ్యారు.



**మాపై జరిగిన దాడిని ఖండిస్తున్నాం : ఎమ్మెల్యే బీఎల్ఆర్**

ఈ రోజు కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా మాపై దాడి దాడి చేశారని ఉప్పల్ నియోజకవర్గం శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి ఆరోపించారు. ఈ దాడిలో మాకు శారీరకంగా, మానసికంగా నష్టం వాటిలిందని శాంతియుతంగా, చట్టబద్ధంగా మా కార్యకలాపాలను నిర్వహిస్తున్న మా మీద ఇలాంటి దాడులు జరగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం ఆయన పేర్కొన్నారు ఈ ఘటన వెనుక ఉన్న వారిని వెంటనే గుర్తించి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన డిమాండ్ చేశారు ఇప్పటికే ప్రజలు ఎవరూ అవాస్తవ ప్రచారాలకు లోనుకాకుండా, వాస్తవాలను తెలుసుకొని మాకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. శాంతి, సామరస్యం, చట్టపాలన మీద మా విశ్వాసం అచంచలంగా ఉంది. ఇలాంటి దాడులు నన్ను నా కార్యకర్తలను భయపెట్టలేవన్నారు.ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశామని న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామని ఆయన పేర్కొన్నారు



## సహ రక్షణ చట్టం సొసైటీ డైరీ ఆవిష్కరణ

**తెలంగాణ సమాచార కమిషనర్ పీవీ శ్రీనివాస్**

**వరంగల్ మహా;** ప్రభుత్వ పాలనలో పారదర్శకత కోసమే 2005లో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారని సమాచార కమిషనర్ పీవీ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం హైదరాబాదు లోని ఆర్టీ ఐ భవన్ సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ డైరీ సహ చట్టం రాష్ట్ర ఆర్గనైజర్ చట్టబోయిన విద్యాసాగర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ అమీర్ ఖాన్ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం కమిషనర్ పీవీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూసమాచార హక్కు చట్టం పౌరులకు పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన అందించడంలో కీలకమైన సాధనమని తెలిపారు.ఆర్టిఐ చట్టాన్ని సక్రమంగా అమలు చేస్తే అవినీతి తగ్గిపోతుందని, ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రభుత్వ శాఖలు పారదర్శకత, జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టం 2005పై అవగాహన కలిగి ఉండాలని అందుకుగాను అనుబంధ సహ చట్టం సొసైటీ సభ్యులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంలో కృషి చేయాలని కోరారు. అలాగే సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ సభ్యులు రాష్ట్రంలో సహ చట్టంపై చేస్తున్న కార్యక్రమాలను అభినందిస్తూ సొసైటీ సభ్యులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా స్టూడెంట్ కన్వీనర్ రాహుల్, జిల్లా సభ్యులుహనుమకొండ జిల్లానిర్వాహక కార్యదర్శి షరీఫ్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు జబీర్ తదితరులు పాల్గొన్నారు.

## 9 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందో బస్తు

**యాదగిరిగుట్ట ఏసీపీ శ్రీనివాస్ నాయుడు**

**మహా:** 11న జరిగే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద భారీ పోలీసు బందో బస్తు ఏర్పాటు చేసినట్లు యాదగిరిగుట్ట ఏసిపి శ్రీనివాస్ నాయుడు తెలిపారు నేడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు లోని ZPHS పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని యాదాద్రి భువనగిరి SP అక్షాంసు యాదవ్ పరిశీలించారుఅనంతరం ఏసిపి శ్రీనివాస్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ ఆలేరు మున్సిపల్ లో 9 సమస్యాత్మక పోలింగ్ లు వున్నాయని పోలింగ్ ప్రక్రియ సజవుగా సాగేందుకు 100 మంది పోలీసులతో బందో బస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు..కార్యాలయంలో ఆలేరు సిఐ యాలాద్రి వున్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**హన్మకొండ మహా;** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని హనుమకొండలోని వేయి స్తంభాల ఆలయంలో నిర్వహించనున్న వేడుకలకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెల 14 నుంచి 18 వరకు జరిగే ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఎటువంటి అసౌకర్యాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.మంగళవారం బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, తో పాటు పోలీస్ వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆలయ పరిసరాలను సందర్శించి, భక్తులకు అందించే సౌకర్యాలు, పారిశుధ్యం, ట్రాఫిక్ నిర్వహణ, తాగునీటి వసతి, విద్యుత్ సరఫరా తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్యూ లైన్ల ఏర్పాటు, పార్కింగ్ ప్రాంతాలు, భక్తుల రాకపోకల మార్గాలు వంటి విషయాలపై సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ రుద్రేశ్వర స్వామి వారిని దర్శించుకుని వేదమంత్రాల సాక్షిగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు సమర్పించారు.తదనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, వేయి స్తంభాల దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సదుపాయం, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసి అత్యవసర సేవలను అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశించినట్లు చెప్పారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక పార్కింగ్ స్థలాలు కేటాయించామని, రవాణా, పోలీస్ శాఖల సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భక్తుల భద్రత కోసం పోలీస్ యంత్రాంగం నిరంతరం నిఘా ఉంచుతుందని పేర్కొన్నారు. ఉత్సవాలను విజయవంతం చేయడంలో భక్తులందరూ అధికారులకు సహకరించి, ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకోవాలని ఎమ్మెల్యే గారు కోరారు.ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, డివిజన్ అధ్యక్షులు కుమార్ యాదవ్, సతీష్, ఆలయ ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్ర శర్మ, ఆలయ ఈఓ అనిల్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల సజావుగా జరుగుటకు ప్రజలు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట జిల్లా మహా:** సూర్యాపేట జిల్లా జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని, ఓటర్లు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా,నిష్పక్షపాతంగా,పారదర్శకంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాటు పూర్తి చేశామని,జిల్లాలో సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్,నేరేడుచర్ల,తిరుమలగిరి మున్సిపాలిటీలో ఉదయం 7.00 గంటల నుండి పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 5.00గంటలకు ముగుస్తుందని తెలిపారు.ఈ నెల 11వ,తేది (బుధవారం) రోజున ఎన్నికల జరుగనున్న సందర్భంగా పోలింగ్ బూతుల వద్ద ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకు నేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చే సమయంలో గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి అనగా ఓటర్ కార్డు, ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, ఫోటో కూడిన పోస్టు ఆఫీసు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్,పాన్ కార్డు,లేబర్ గుర్తింపు కార్డు,ఇండియన్ పాస్ పోర్టుతొ జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, దివ్యాంగుల గుర్తింపు కార్డు అలాగే అధికారిక గుర్తింపు కార్డులు తదితర వాటిలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని కలెక్టర్ సూచించారు. ఓటర్లు ఓటు హక్కును నూరు శాతం వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణకు తొడ్పాటును అందించాలన్నారు.జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 141 వార్డులలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. పోలింగ్ కట్టుదిట్టంగా నిర్వహించేందుకు 446 పోలింగ్ అధికారులు, 446 ఏపీఓ, 1340 ఓపిఓ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల సజావు నిర్వహణకు 51 మంది జోనల్ అధికారులు, 46 మంది రూట్ అధికారులు నియమించా మన్నారు.స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు 10 ఎస్ఎస్ టీ, 15 ఎఫ్ ఎస్ టీ, 7 వీవీటి, ఏటి 7బృందాలు ఏర్పాటు చేశామన్నారు. పోటీదారుల వ్యయ నియంత్రణకు 5గురు ఏఇఓ లు, వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. 55 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు కలెక్టర్ అన్నారు. ఎన్నికల సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు, తిరిగి పోలింగ్ కేంద్రాల నుండి స్ట్రాంగ్ రూమ్ కు తరలింపుకు 46 బస్సులను సిద్ధం చేసినట్లు, పోలీస్ ఎస్కార్టుతో బందోబస్తుకు కార్యాచరణ చేసినట్లు తెలిపారు.ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛ, న్యాయబద్ధంగా జరిగేలా అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ లు జనరల్ అబ్జర్వర్ పాండదాస్ తో కలిసి ఎస్పీ ఇంజనీరింగ్ కాలేజీ లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, కౌంటింగ్ సెంటర్ ను పరిశీలించారు ఆర్డిఓ వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వెండి ధర ఇంకా ఎంత పెరుగుతుందంటే..?

బంగారం, వెండి ధరలు భారీగా పెరుగుతున్న తరుణంలో.. ప్రముఖ ఇన్వెస్టర్, ప్రసిద్ధ 'రిచ్ డాడ్ పూర్ డాడ్' (Rich Dad Poor Dad) పుస్తక రచయిత రాబర్ట్ కియోసాకి తాజాగా ఒక ట్వీట్ చేశారు. ఇందులో తాను 600 సిల్వర్ ఈగల్స్ కొనుగోలు చేసినట్లు చెప్పుకొచ్చారు. ఇటీవల నేను మరో 600 యూఎస్ సిల్వర్ ఈగల్స్ కొనుగోలు చేశాను. ఈ రోజు వెండి స్పాట్ ధర ఒక ఔన్సుకు 82 డాలర్లుగా ఉంది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను గమనిస్తే, భవిష్యత్తులో వెండి ధర మరింత పెరిగే అవకాశం ఉందని నా నమ్మకం. ముఖ్యంగా 2026లో వెండి ధర ఒక్క ఔన్సుకు 200 డాలర్లకు చేరుకోవచ్చు, లేదా దానికంటే కూడా ఎక్కువ కావచ్చు అని నేను భావిస్తున్నాను. ఇప్పటి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అమెరికన్ డాలర్ స్థితి ఆందోళనకరంగా మారుతోంది. అధిక రుణాలు, ద్రవ్యోల్బణం వంటి కారణాల వల్ల డాలర్ విలువ క్రమంగా తగ్గే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో కాగితపు కరెన్సీ (ఫియట్ కరెన్సీ)పై మాత్రమే ఆధారపడే వారు భవిష్యత్తులో నష్టాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఫియట్ కరెన్సీ విలువ అనేది.. కేవలం ప్రభుత్వ నమ్మకంపై ఆధారపడి ఉంటుంది. కానీ వెండి, బంగారం వంటి విలువైన లోహాలకు వేల ఏళ్ల చరిత్ర ఉంది. ఇవి ద్రవ్యోల్బణం నుంచి సంపదను కాపాడే సాధనాలుగా పని చేస్తాయి. అందుకే కరెన్సీ విలువ తగ్గుతున్న సమయంలో నిజమైన ఆస్తులైన.. వెండి వంటి లోహాల్లో పెట్టుబడి పెట్టడం తెలివైన నిర్ణయం అని కియోసాకి పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఆర్థిక అస్థిరత మరింత పెరిగే అవకాశం ఉంది. అలాంటి పరిస్థితుల్లో కేవలం డబ్బును దాచుకునేవారి కంటే.. నిజమైన విలువ ఉన్న ఆస్తుల్లో (బంగారం, వెండి మొదలైనవి) పెట్టుబడి పెట్టినవారే లాభపడతారు. ఈ విషయాన్ని గమనించి, భవిష్యత్తు కోసం జాగ్రత్తగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. జాగ్రత్తగా ఉండండి, అని కియోసాకి ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కియోసాకి ఒకేసారి 600 యూఎస్ సిల్వర్ ఈగల్స్ కొనుగోలు చేయడంతో.. వెండి రేటు తప్పకుండా పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నట్లు కొందరు చెబుతున్నారు. కాగా.. ఇండియన్ మార్కెట్లో కూడా వెండి ధరలు పెరుగుతూ.. తగ్గుతూ.. నేడు (ఫిబ్రవరి 10) కేజీ రేటు రూ.3 లక్షలకు చేరుకుంది. అంటే ఒక గ్రాము 300 రూపాయలన్నమాట. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే.. ఈ రేటు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.



## ఫెరారీ తొలి ఎలక్ట్రిక్ కారు.. పేరేంటో తెలుసా?






సూపర్ కార్లను లాంచ్ చేస్తూ.. గ్లోబల్ మార్కెట్లో అత్యధిక ప్రజాదరణ పొందిన ఫెరారీ కంపెనీ.. తన మొట్టమొదటి ఎలక్ట్రిక్ స్పోర్ట్స్ కారుకు ఫెరారీ లూసే (Ferrari Luce) అనే పేరును అధికారికంగా ధృవీకరించింది. ఫిబ్రవరి 9, 2026న శాన్ ఫ్రాన్సిస్కోలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఈ ప్రకటన చేసింది. ఫెరారీ లూసే క్యాబిన్ డిజైన్‌ను మాజీ ఆపిల్ డిజైన్ చీఫ్ అభివృద్ధి చేశారు. దీంతో ఇది రెట్రో డిజైన్ పొందింది. ఈ కారులో టచ్‌స్క్రీన్‌లు మాత్రమే కాకుండా.. నాబ్‌లు & స్విచ్‌లు కూడా ఉన్నాయి. డ్రైవింగ్ అనుభవాన్ని ఎప్పటిలాగే అందించడానికి ఇలా డిజైన్ చేసినట్లు సంస్థ వెల్లడించింది. త్రీస్పోక్ స్టీరింగ్ వీల్ ఉంటుంది. ఇది తేలికగా ఉండటమే కాకుండా ప్రీమియం అనుభూతిని ఇస్తుంది. రేంజ్, టూర్ & పెర్ఫార్మెన్స్ వంటి డ్రైవింగ్ మోడ్‌ల కోసం రోటరీ స్విచ్‌లు ఉంటాయి. కుడి వైపున ఉన్న ఎరుపు మానెట్టినో డయల్ డ్రైవర్లు.. ఐస్, వెట్, డ్రై, స్పోర్ట్ & ఈఎస్సీ ఆఫ్ వంటి ఛాసిస్ సెట్టింగ్‌లను టోగుల్ చేయడానికి అనుమతిస్తుంది. 12.5 అంగుళాల ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్, ఓఎల్ఈడీ డిస్ప్లే ఉంటాయి. బ్యాటరీ స్థితి, పవర్ రీజెనరేషన్, టైర్ ప్రెజర్ & జీ ఫోర్స్ డేటాను ఇందులో చూడవచ్చు. ఫెరారీ లూస్ ప్రత్యేకమైన కంట్రోల్ సిస్టమ్ పొందనుంది. సెంటర్ కన్సోల్‌లో కప్ హోల్డర్‌లు, బూట్ & లాక్ ఫంక్షన్‌ల కోసం భౌతిక బటన్లు, నాలుగు విండోల కోసం స్విచ్‌లు ఉంటాయి. వెనుక ప్రయాణీకులు స్పీడ్, ల్యాప్ టైమ్స్ తెలుసుకోవడానికి టచ్‌స్క్రీన్‌ను పొందుతారు.

# కంపెనీలకు వ్యాపారమే ముఖ్యం


కార్పొరేట్ ప్రపంచంలో లాయల్టీ (నమ్మకంగా పని చేయడం) కంటే అడాప్టబిలిటీ (మార్పుకు అనుగుణంగా మారడం) ముఖ్యమని ఒక సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ చెబుతున్నారు. ఒకే సంస్థలో దాదాపు 15 ఏళ్ల పాటు సేవలందించి అనూహ్యంగా ఉద్యోగం కోల్పోయిన ఓ 40 ఏళ్ల భారతీయ టెక్కీ తన ఆవేదనను, తాను నేర్చుకున్న పాఠాలను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. 'దాదాపు 15 సంవత్సరాల తర్వాత ఉద్యోగం నుంచి తొలగించారు' అనే శీర్షికతో రెడ్డిట్‌లో ఓ వ్యక్తి అప్‌లోడ్ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. కొవిడ్19 తర్వాత సదరు కంపెనీ నిధుల కోసం తీవ్రంగా ప్రయత్నించిందని, అయితే జులైలో నిధులు నిలిచిపోవడంతో పరిస్థితి తలకిందులైందని ఆయన పేర్కొన్నారు. అధికారికంగా లేఆఫ్ ప్రకటించే కంటే స్వచ్ఛందంగా రాజీనామా చేయమని మేనేజ్‌మెంట్ డిమాండ్ చేయడంతో ఆయన కంపెనీ నుంచి బయటకు రావాల్సి వచ్చిందని చెప్పారు. 'నేను అక్కడ చాలా సౌకర్యవంతంగా ఉన్నాను. కొత్త సవాళ్లు ఉన్నాయి. చాలా సమర్థంగా పని చేసేవాడిని. అందుకే 15 ఏళ్లలో కేవలం బయట ఒకటి రెండు ఇంటర్వ్యూలు మాత్రమే ఇచ్చాను. కానీ ఇప్పుడు వాస్తవం అర్థమవుతోంది' అని పేర్కొన్నారు. మళ్లీ ఉద్యోగ వేటలో భాగంగా 6070 కంపెనీలకు దరఖాస్తు చేసుకున్న తర్వాత మార్కెట్ పరిస్థితిని విశ్లేషిస్తూ తోటివారి కోసం ఆయన కొన్ని అంశాలు తెలియజేశారు.



కంపెనీకి వ్యాపారమే ముఖ్యం. మిమ్మల్ని ఎప్పుడైనా రీప్లేస్ చేయవచ్చు. ఒకే చోట ఎక్కువ కాలం ఉండకండి. కంపెనీ భవిష్యత్తు గురించి ఎప్పుడూ ఆరా తీస్తూ ఉండండి. కొత్త విషయాలు నేర్చుకోవడం ఆపకండి. మీ మార్కెట్ విలువ తెలుసుకోవడానికి ఇంటర్వ్యూలకు హాజరవుతుండాలి. మీ విజయాలను, ప్రాజెక్టులను ఎప్పటికప్పుడు రికార్డ్ చేసుకోండి. ప్రతి 612 నెలలకు లింక్డ్ఇన్, సీవీ అప్‌డేట్ చేయండి. పరిచయాలను పెంచుకోండి. అవి కష్టకాలంలో ఆదుకుంటాయి. కంపెనీలు రెజెక్ట్ చేస్తున్నా పెద్ద రోల్స్ కోసం ప్రయత్నించండి. ఇంటర్వ్యూ తర్వాత లోపాలను అడిగి తెలుసుకోండి. మీ ఉద్యోగం మాత్రమే మీ గుర్తింపు కాదు.

### నెటిజన్ల స్పందన

ఈ పోస్ట్‌పై నెటిజన్లు విభిన్నంగా స్పందిస్తున్నారు. 'ఒకే కంపెనీలో ఏళ్ల తరబడి ఉండటం వల్ల మీరు రీప్లేస్ కోసం ఉన్న పాత ఫర్నిచర్‌లా మారిపోతారని ఒక యూజర్ స్పందించారు. మరో యూజర్ తన అనుభవాన్ని పంచుకుంటూ.. 'నేను 11 ఏళ్లలో 11 ఉద్యోగాలు మారాను. ప్రతిసారీ కొత్త టెక్నాలజీ నేర్చుకుంటూనే ఉన్నాను. కంపెనీ కుటుంబంలా అనిపించవచ్చు కానీ, మన నిజమైన కుటుంబం ఇంట్లోనే ఉంటుంది. ఎప్పుడూ అప్‌డేటెడ్‌గా ఉండటమే మనుగడకు మార్గం' అని సలహా ఇచ్చారు.




## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



# గతవారం ప్రమాదం.. ఇప్పుడు వెలుగులోకి

ఇటలీ వేదికగా ప్రస్తుతం వింటర్ ఒలింపిక్స్ జరుగుతున్నాయి. అయితే ఈ క్రీడలు ప్రారంభ సమయంలోనే భారీ విషాదం చోటుచేసుకుంది. గతవారం ఈ ప్రమాదం జరగ్గా.. ఇప్పుడిది వెలుగులోకి వచ్చింది. బ్యాక్ కంట్రీ స్కీయర్స్, హైకర్స్, పర్వతారోహకులు దాదాపు 13 మంది మృతి చెందారు. వీరిలో 10 మంది అవలాంచి కారణంగానే మరణించారు. ఇవి ఒలింపిక్స్ జరుగుతున్న చోటుకి చాలా దూరంలోనే సంభవించాయి. ఇటలీ పర్వత రక్షణ బృందం చెప్పిన దాని ప్రకారం.. ఈ మధ్య తుపానుల కారణంగా కొత్త మంచు పొరలు ఏర్పడటం, బలహీనమైన లోపలి పొరల్లో మంచు కదలడం వల్ల అల్పైన్ ప్రాంతాల్లో అత్యంత ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇది ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా సరిహద్దు ప్రాంతాలని ప్రభావితం చేస్తుంది. ఈ క్రమంలోనే పర్యాటకులు, స్కీయర్స్, పర్వతారోహకులు అప్రమత్తంగా ఉండమని అధికారులు హెచ్చరించారు. గతవారం చోటుచేసుకున్న మరణాలు.. లోంబార్డీ, ట్రెంటినో, సౌత్ టైరోల్, మార్మోలాడా గ్లేసియర్, మాంటే గ్రప్పా, అపెన్నైన్స్, వాలే డోస్టా ప్రాంతాల్లో జరిగాయాని చెప్పిన అధికారులు.. ఒలింపిక్ జరుగుతున్న స్థలాలు భద్రంగా ఉన్నాయని, ఎప్పటికప్పుడు వాటిని పర్యవేక్షిస్తున్నామని స్పష్టం చేశారు. అవలాంచి హెచ్చరికలని గమనిస్తూ, పరిస్థితి చక్కబడే వరకు పర్వతారోహకులు.. ప్రయాణాలకు వాయిదా వేసుకోవాలని అధికారులు సూచించారు.



# జిమ్మీ లాయ్‌కి 20 ఏళ్ల జైలు

## మీడియా మాజీ అధిపతికి హాంకాంగ్ కోర్టు శిక్ష

### ప్రభుత్వ వ్యతిరేక కుట్రలకు లాయ్‌ని సూత్రధారిగా పేర్కొన్న జడ్జీలు



**హాంకాంగ్:** చైనా కమ్యూనిస్ట్ ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శించే ప్రజాస్వామ్య అనుకూల, హాంకాంగ్ మీడియా మాజీ అధిపతి జిమ్మీ లాయ్(78)కి 20 ఏళ్ల జైలు శిక్ష పడింది. దేశ భద్రతకు ప్రమాదం కలిగించేందుకు విదేశీ శక్తులతో చేతులు కలిపారని, విద్రోహ వార్తా కథనాలను ప్రచురించారని బ్రిటిష్ పౌరుడు కూడా అయిన లాయ్‌పై అభియోగాలున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక కుట్రలన్నిటికీ జిమ్మీ లాయ్‌ని ముఖ్య సూత్రధారిగా తీర్పు సందర్భంగా జడ్జిలు పేర్కొన్నారు. లాయ్ వయస్సు, ఆరోగ్య పరిస్థితులు, కఠినమైన ఏకాంత కారాగారవాసం వంటి వాటిని పరిగణనలోకి తీసుకుని, జరిమానా తగ్గించామన్నారు. అక్రమాలకు సంబంధించిన వేర్వేరు కేసుల్లో ఆయన ఐదేళ్ల 9 నెలలపాటు శిక్ష అనుభవించాల్సి ఉన్నందున ఇది పూర్తయ్యాకే తాజాగా విధించిన జైలు శిక్షను అనుభవించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

హాంకాంగ్‌లో అసమ్మతిని అణచివేసేందుకు చైనా ప్రభుత్వం తీసుకు వచ్చిన కఠినమైన జాతీయ భద్రతా చట్టం కింద విధించిన మొట్టమొదటి దీర్ఘకాలం శిక్ష ఇదే కావడం గమనార్హం. లాయ్‌తోపాటు ఆయన స్థాపించిన యాపిల్ డైలీ వార్తాపత్రికలోని ఆరుగురు ఉద్యోగులు, ఇద్దరు ఉద్యమకారులకు కూడా పదేళ్లు, ఆరేళ్లు, మూడు నెలల జైలు శిక్షలు విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారు.

వీరిలో ఎక్కువ మంది నేరం అంగీకరించడంతోపాటు ప్రభుత్వం పక్షానికి మారడంతో శిక్షల తీవ్రత తగ్గింది. కాగా, సోమవారం కోర్టుకు వచ్చే సమయంలో అక్కడున్న మద్దతుదారుల వైపు చేతులు ఊపుతూ నవ్వుతూ కనిపించిన లాయ్...తిరిగి వెళ్లేటప్పుడు మాత్రం సీరియస్‌గా ఉన్నారు. తీర్పు విన్న తర్వాత పబ్లిక్ గ్యాలరీలో ఉన్న కొందరు రోదించారు. ఈ తీర్పుపై అప్పీల్‌కు వెళతారా అని ప్రశ్నించగా జిమ్మీ లాయర్ 'నో కామెంట్' అంటూ బదులిచ్చారు.

కాగా, తన తండ్రి జైలులోనే అమరుడవుతారని లాయ్ కుమార్తె గద్గద స్వరంతో అన్నారు. 'మా గుండె బద్దలైంది' అని ఆయన కుమారుడు సెబాస్టియన్ అన్నారు. ప్రజాస్వామ్య హక్కుల కోసం 2019లో హాంకాంగ్‌లో నిరసనలు తీవ్రతరమయ్యాయి. ఆ సమయంలో చైనా ప్రభుత్వం వివాదాస్పద జాతీయ భద్రతా చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ చట్టం కింది 2020లో హాంకాంగ్ అధికారులు లాయ్‌తోపాటు కొన్ని నెలల వ్యవధిలోనే యాపిల్ డైలీ సీనియర్ జర్నలిస్టులను కూడా అరెస్ట్ చేశారు. దీంతో, 2021లో ఆ పత్రిక మూతబడింది.

# ఉగ్రవాదులకు అనుకూలంగా బ్రిటన్ చట్టాలు?

బ్రిటన్‌లోని బర్మింగ్‌హామ్‌లో రాబోయే మే నెలలో నగర కౌన్సిలర్ ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఇందులో ఓ ఉగ్రవాది పోటీ చేస్తుండటం షాకింగ్‌గా అనిపిస్తోంది. 1999లో యెమెన్‌లోని బ్రిటీష్ కాన్సులేట్, ఓ మసీదు, స్విస్ హోటల్‌పై బాంబు దాడులు జరగ్గా.. వీటిలో భాగమైన షాహిద్ భట్ దోషిగా తేలాడు. ఉగ్రవాద సంఘాలతో సంబంధాలు కారణంగా జైలుశిక్ష అనుభవించాడు. ఉగ్రవాది అబూ హమ్జాకు గతంలో అనుచరుడిగా ఉన్న భట్.. అప్పట్లోనే అఫ్గానిస్తాన్, బోస్నియా, తర్వాత యెమెన్‌కు వెళ్లినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే తనపై వచ్చిన విమర్శలను షాహిద్ ఖండించాడు. బర్మింగ్‌హామ్ కౌన్సిలర్ ఎన్నికల్లో పోటీ చేసే విషయమై తనని తాను సమర్థించుకున్నాడు. యెమెన్ కోర్టులో తప్పుడు వాంగ్మూలాల ఆధారంగా నాకు శిక్ష విధించారు. కౌన్సిలర్ ఎన్నికల్లో నాకే ఓటేయాలని ఎవరినీ బలవంతం చేయను. నచ్చకపోతే నాకు ఓటు వేయొద్దు అని షాహిద్ భట్ క్లారిటీ ఇచ్చాడు. షాహిద్ భట్.. ఇండిపెండెంట్ క్యాండిడేట్ కూటమి తరపున ఎన్నికల్లో పోటీ చేస్తున్నాడు. దీనికి అఖ్మద్ యాకుబ్, షకీల్ అఫ్జర్ నాయకత్వం వహిస్తున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో గాజా, పాలస్తీనా అంశాలపై లేబర్ పార్టీ వైఖరితో అసంతృప్తిగా ఉన్న ఓటర్లపై ఈ కూటమి ప్రభావం చూపగలదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాబోయే కౌన్సిల్ ఎన్నికల్లో లేబర్ పార్టీ సంప్రదాయ ఓటు బ్యాంకుని ఈ స్వతంత్ర అభ్యర్థులు దెబ్బతీయగలదని అంచనా వేస్తున్నారు. బ్రిటన్ చట్టాల ప్రకారం, విదేశాల్లో లేదా దశాబ్దాల క్రితం జరిగిన నేరాల్లో శిక్ష అనుభవించినవారికి కొన్ని ప్రత్యేక మినహాయింపులు ఉన్నాయి. ఈ నిబంధనలు భట్‌కు అనుకూలంగా మారాయి. ఈ వ్యవహారంపై ప్రముఖ నాయకులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. లేబర్ ఎంపీ జెస్ ఫిలిప్స్ మాట్లాడుతూ.. ఉగ్రవాద దోషిగా తేలిన వ్యక్తి ప్రజాప్రతినిధిగా పోటీపడటం అత్యంత దురదృష్టకరం అని వ్యాఖ్యానించారు.




# బంగ్లాపై ట్రంప్ కరుణ..

## కీలక రంగానికి సుంకాల ఎత్తివేత!

**ఢాకా:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పొరుగు దేశం బంగ్లాదేశ్‌పై అపార కరుణ చూపించారు. ఈ ఇరు దేశాల మధ్య కీలక వాణిజ్య ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం బంగ్లాదేశ్ నుండి అమెరికాకు ఎగుమతయ్యే వస్తువులపై సుంకాలను 19 శాతానికి తగ్గించారు. గత ఏడాది ఏప్రిల్‌లో అమెరికా తొలుత 37 శాతం సుంకాన్ని ప్రతిపాదించగా, సుదీర్ఘ చర్చల దరిమిలా గత ఆగస్టులో దానిని 20 శాతానికి తగ్గించారు. ఇప్పుడు తాజా ఒప్పందంతో ఇది మరింత తగ్గి 19 శాతానికి చేరుకుంది. ముఖ్యంగా అమెరికా ముడి పదార్థాలను (కాటన్, కృత్రిమ నూలు) ఉపయోగించి, బంగ్లాదేశ్‌లో తయారు చేసే దుస్తులకు సుంకాల నుండి పూర్తిగా మినహాయింపు ఇచ్చారు. దీనికోసం ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తామని అమెరికా హామీ ఇచ్చింది. ఈ ఒప్పందంలో భాగంగా బంగ్లాదేశ్ కూడా అమెరికా పారిశ్రామిక, వ్యవసాయ ఉత్పత్తులకు తమ మార్కెట్‌లో ప్రాధాన్యత కల్పించేందుకు అంగీకరించింది. రసాయనాలు, వైద్య పరికరాలు, యంత్రాలు, మోటార్ వాహనాలు, వాటి విడి భాగాలతో పాటు సోయా, డెయిరీ, బీఫ్, పౌల్ట్రీ వంటి అమెరికా ఆహార ఉత్పత్తులకు బంగ్లాదేశ్‌లో మార్కెట్ ఏర్పడనున్నది. అమెరికా 'ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్' (ఎఫ్‌డీఏ) ధృవీకరణలను ఇకపై బంగ్లాదేశ్ గుర్తించనుంది. రాబోయే 15 ఏళ్లలో అమెరికా నుండి సుమారు 15 బిలియన్ డాలర్ల(రూ.1,36,063 కోట్లు) విలువైన ఇంధన ఉత్పత్తులను, 3.5 బిలియన్ డాలర్ల(రూ.31,748 కోట్లు) వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసుకోవాలని బంగ్లాదేశ్ నిర్ణయించింది. విమానయాన రంగంలో 'బిమన్ బంగ్లాదేశ్ ఎయిర్‌లైన్స్' అమెరికాకు చెందిన బోయింగ్ సంస్థ నుండి 14 కొత్త విమానాలను కొనుగోలు చేయనుంది. వీటితో పాటు అదనపు ఆర్డర్లకు కూడా అవకాశం ఉంది. రక్షణ రంగంలో సైతం బంగ్లాదేశ్ అమెరికా నుండి సైనిక పరికరాలను కొనుగోలు చేయనుంది. అంతర్జాతీయ కార్మిక హక్కులు, పర్యావరణ పరిరక్షణ ప్రమాణాలను పాటించేందుకు కట్టుబడి ఉంటున్నట్లు బంగ్లాదేశ్ ప్రకటించింది. సుదీర్ఘ చర్చల దరిమిలా కుదిరిన ఈ ఒప్పందాన్ని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ స్వాగతించారు. ఈ సందర్భంగా అమెరికా వాణిజ్య ప్రతినిధి జామీసన్ గ్రీర్ మాట్లాడుతూ, అమెరికా ఎగుమతిదారులకు కొత్త అవకాశాలను సృష్టించడంలో, వాణిజ్య అడ్డంకులను తొలగించడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగు అని అన్నారు. బంగ్లాదేశ్ ఆర్థిక వ్యవస్థలో 80 శాతం వాటా కలిగిన వస్త్ర రంగం ఈ ఒప్పందంతో మరింత బలోపేతం కానుంది. అమెరికా ముడిపదార్థాలు వినియోగించి తయారు చేసే వస్త్రాలకు సుంకం ఎత్తివేయడం బంగ్లాదేశ్‌కు భారీ ఊరటనిచ్చే అంశంగా మారింది.






## రెమ్యునరేషన్ లేకుండా సినిమా

సినిమా కళాత్మక వ్యాపారం. ఇక్కడ తారలు తమ ఇమేజ్‌ను బట్టి పారితోషకాల్ని డిమాండ్ చేస్తుంటారు. ఇక అగ్ర తారలైతే రెమ్యునరేషన్ విషయంలో ఏమాత్రం రాజీపడరు. కానీ ఈ ధోరణికి భిన్నంగా అగ్ర కథానాయిక తమన్నా 'ఓ రోమియో' అనే హిందీ సినిమాలో అతిథి పాత్రలో నటించినందుకుగాను ఎలాంటి పారితోషికాన్ని తీసుకోలేదట. ప్రస్తుతం ఈ విషయం బాలీవుడ్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. షాహిద్‌కపూర్, త్రిప్తి డిమ్రి జంటగా నటించిన ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌కు విశాల్ భరద్వాజ్ దర్శకత్వం వహించారు. ఈ నెల 13న ప్రేక్షకుల ముందుకురానుంది. ప్రచార కార్యక్రమాల సందర్భంగా దర్శకుడు విశాల్ భరద్వాజ్ రెమ్యునరేషన్ల అంశం గురించి మాట్లాడారు.

కథానాయిక తమన్నా, '12th ఫెయిల్' ఫేమ్ విక్రాంత్ మస్సే ఈ సినిమాలో అతిథి పాత్రల్లో నటించారని, తనతో ఉన్న స్నేహసంబంధాలతో పాటు ఓ మంచి కథకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో వారిద్దరూ పైసా పారితోషికాన్ని తీసుకోకుండానే నటించారని, ఈ రోజుల్లో అంతటి ఉదార స్వభావం ఉన్న వారు అరుదని ప్రశంసించారు. గెస్ట్‌రోల్ కోసం కొన్ని రోజులే కేటాయించినా.. ఇప్పుడున్న వ్యాపార దృక్కోణంలో ఉచితంగా నటించడం గొప్ప విషయమని బాలీవుడ్ వర్గాలంటున్నాయి. గత ఏడాది వచ్చిన 'ఓదెల2' తర్వాత తెలుగులో తమన్నా మరే చిత్రానికి సైన్ చేయలేదు.



### ఎన్నో హిట్లిచ్చిన బ్యూటీ..

## కానీ, స్కిన్ షో తప్పడం లేదా?

చిత్రపరిశ్రమలో కథానాయికలు ఎక్కువగా ప్రాముఖ్యతనిచ్చేది అందాల ప్రదర్శనకే అని చెప్పవచ్చు. అవకాశాల కోసం స్కిన్ ప్రదర్శనతో కూడిన ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో విడుదల చేస్తుంటారు. టాప్ హీరోయిన్‌గా ఎదిగినా, ఆ స్థానాన్ని నిలుపుకోవడానికి వారికి ఒకే ఒక్క ఆయుధం అందాలారబోతే. నటి రాశీఖన్నా ఇందుకు అతీతం కాదు. చూడ చక్కని నటి ఈ బ్యూటీ. అంతే కాదు పాన్ ఇండియా నటి అన్నది అదనపు గుర్తింపు. 2013లో మెడ్రాస్ కఫే అనే చిత్రంతో నాయకిగా ఎంట్రీ ఇచ్చిన ఈ భామ ఆ తరువాత తెలుగు, తమిళం తదితర భాషల్లో నటిస్తు మంచి పేరు తెచ్చుకున్నారు. తమిళంలోకి ఇమైకా నొడిగల్ అనే చిత్రంతో ఎంట్రీ ఇచ్చారు. ఆ చిత్రం మంచి విజయాన్ని సాధించింది. అయితే అందులో హీరో అక్కగా నటించిన నయనతార ఆ క్రెడిక్ట్‌ను కొట్టేశారు. అయితే నటి రాశీఖన్నాకు ఆ చిత్రం మంచి ఎంట్రీనే అయ్యింది. అలా నటుడు రవిమోహన్‌కు జంటగా అడంగుమరు అనే చిత్రంలో నటించారు. ధనుష్‌తో కలిసి తిరుచిట్రంఫలం (తిరు) చిత్రంలో క్యామియో పాత్రలో నటించారు. సర్దార్ చిత్రంలో నటుడు కార్తీకి జంటగా నటించారు. సుందర్.సీ దర్శకత్వంలో అరణ్మణై 4 చిత్రంలో తమన్నతో పోటీ పడి అందాలను ఆరబోశారు. విశేషం ఏమిటంటే కోలీవుడ్‌లో ఈ అమ్మడు నటించిన చిత్రాలన్నీ మంచి సక్సెస్ అయ్యాయి. తెలుగులోనూ హిట్ చిత్రాల్లో నటించారు. అలా నటిగా పుష్కర కాలాన్ని అధిగమించారు. అయినా ఈమెకు స్టార్ ఇమేజ్ రాకపోవడం గమనార్హం. అంతే కాదు ప్రస్తుతం అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారు. ఈక్రమంలో తాజాగా ప్రత్యేక ఫొటో సెషన్ ఏర్పాటు చేసుకుని హాట్‌హాట్ ఫొటోలు సోషల్ మీడియాలో విడుదల చేశారు. ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. మరి ఇవి ఎంత వరకు అవకాశాలను తీసుకొస్తాయో చూడాలి.



## ఆయా షేర్

'ది ప్యారడైజ్' సినిమా కోసం అదిరిపోయే డ్యాన్స్ పెర్ఫార్మెన్స్ చేస్తున్నారు జడల్. ఏ రేంజ్‌లో అనేది సిల్వర్ స్క్రీన్స్ పై చూడాలి. 'దసరా' వంటి సూపర్‌హిట్ మూవీ తర్వాత హీరో నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్ లో రూపొందుతున్న సినిమా 'ది ప్యారడైజ్'. మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సంపూర్ణేష్ బాబు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఎస్ఎల్‌వీ సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోన్న ఈ సినిమాలో జడల్ అనే పాత్రలో నాని నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ హైదరాబాద్‌లో జరుగుతోంది. నానిపై ఇంట్రో సాంగ్ చిత్రీకరిస్తున్నారు. 'ఆయా షేర్..' అంటూ సాగే ఈ పాటకు సుధన్ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీ ఎనిమిది భాషల్లో ఈ ఏడాదే రిలీజ్ కానుంది.



## డ్రాగన్ యాక్షన్

జోర్డాన్ లో ల్యాండ్ అయ్యారు డ్రాగన్ . హీరో ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్‌నీల్ కాంబినేషన్ లో రూపొందుతున్న సినిమా 'డ్రాగన్ ' (ప్రచారంలో ఉన్న టైటిల్). రుక్మిణీ వసంత్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో అనిల్ కపూర్, టొవినో థామస్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారని సమాచారం. కాగా, ఈ సినిమా కొత్త షెడ్యూల్ జోర్డాన్ లొకేషన్స్ లో ప్రారంభం అయిందని తెలిసింది. దాదాపు నెల పాటు జరిగే ఈ షూటింగ్‌లో ప్రధానంగా మూడు యాక్షన్ సీక్వెన్స్ లను చిత్రీకరించనున్నారట ప్రశాంత్ నీల్. ఈ సినిమాలోని ఎన్టీఆర్ క్యారెక్టరైజేషన్ లో డిఫరెంట్ షేడ్స్ ఉంటాయని, మే 20న ఎన్టీఆర్ బర్త్ డేకి 'డ్రాగన్ ' ఫస్ట్‌లుక్, టీజర్ రిలీజ్ కావొచ్చనే టాక్ ఫిల్మ్‌నగర్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. నందమూరి కల్యాణ్‌రామ్, నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్, కొసరాజు హరికృష్ణ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాదే రిలీజ్ కానుంది.



## ఆరేళ్ల క్రితం నాటి సిరీస్.. ఇప్పుడు ట్రెండింగ్

గత కొన్నిరోజులుగా ఎప్‌స్టీన్ అనే వ్యక్తి పేరు సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతోంది. దానికి చాలానే కారణాలు ఉన్నాయి. అమెరికాకు చెందిన ఈయన.. అగ్రరాజ్యాన్ని కుదిపేసిన భారీ సెక్స్ కుంభకోణానికి ప్రధాన సూత్రధారి. 198090ల్లో పేద, మధ్య తరగతి బాలికలకు, అమ్మాయిలకు డబ్బు ఆశ చూపించి..ఫ్లోరిడా,న్యూయార్క్, వర్జిన్ ఐలాండ్స్, మెక్సికోల్లోని నివాసాలకు పిలిపించి అఘాయిత్యాలకు పాల్పడేవాడని ఆరోపణ. బాధితురాలికి కొంత డబ్బు ఇచ్చి, మరో యువతిని ఆ బంగ్లాకు తీసుకొస్తే మరికొంత కమీషన్ ఇస్తానని ఆశ చూపేవాడు. ఇది అప్పట్లో బయటపడింది. దాదాపు రెండు దశాబ్దాల పాటు సాగిన ఈ చీకటి వ్యవహారం 2005లో బట్టబయలైంది. 2005లో ఎప్‌స్టీన్‌ని అరెస్ట్ చేసి కొన్ని నెలలు జైలులో ఉంచారు. 2019లో మీటూ ఉద్యమం సమయంలో మరోసారి ఆరోపణలు వచ్చేసరికి అరెస్ట్ చేశారు. అదే ఏడాది ఆగస్టులో.. జైలులోనే అనుమానాస్పద రీతిలో చనిపోయాడు. అది ఆత్మహత్య అని పోలీసులు తేల్చినప్పటికీ.. ఇప్పటికీ పలు అనుమానాలు ఉన్నాయి. అయితే ఎప్‌స్టీన్ మరణించిన ఏడాది తర్వాత ఇతడి జీవితం ఆధారంగా 'జెఫ్రీ ఎప్‌స్టీన్ : ఫిల్తీ రిచ్' పేరుతో నెట్‌ఫ్లిక్స్‌లో ఓ డాక్యుమెంటరీ రిలీజైంది. 4 ఎపిసోడ్స్ ఉన్న ఈ సిరీస్‌కి లిసా బ్రయంట్ దర్శకత్వం వహించారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్ మరోసారి వైరల్ అవుతుండటంతో ఆరేళ్ల క్రితం రిలీజైన ఈ డాక్యుమెంటరీ ఇప్పుడు మరోసారి ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఇందులో టీచర్ స్థాయి నుంచి ఫైనాన్షియర్‌గా ఎప్‌స్టీన్ ఎలా ఎదిగాడు? లైంగిక నేరాలకు ఎలా పాల్పడ్డాడు? నిందితుని చేతిలో మోసపోయిన వారి వ్యథలు ఏంటి? చివరకు జైలులోనే ఆత్మహత్యకు దారి తీసిన పరిస్థితుల ఏంటనేది చూపించారు.అయితే ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో బిల్ క్లింటన్, ఎలాన్ మస్క్, ట్రంప్, బిల్ గేట్స్ తదితరుల పేర్లు ఉండటం పెద్ద చర్చకు దారి తీసింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com